**నేటి కందం- నేటికి అందం**

వేసము మార్చెడి సమయం
బాసన్నము గాగ శంకరాచార్యుడు-కై
లాసము శివుడై వెడలిన
భాసుర దినమును దలచెద భక్తి ప్రపత్తిన్

(జూన్ 8 శంకరాచార్య కైలాస గమనం )

-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

**చురక**

కుటుంబ పార్టీలలో
కిరీటము ఒక్కనిదే
బయటివారికెవ్వరికి
బలమున్నా చిక్కనిదే
అందుకొరకే వారసత్వ
అధికారం ప్రాకులాట
అన్న చెల్లె ఎవ్వరయినా
అందుకొరకే కీచులాట

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ ఆదివారం 8-6-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:236 పేజీలు:6 వెల: రూ.1/-


# నేడు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ



**-కొత్తగా ముగ్గురు లేదా నలుగురికి చోటు**
**-రేవంత్ సీనియర్లతో మంతనాలు**
**-నిన్న మీనాక్షి నటరాజన్ తో రెండు గంటల పాటు చర్చలు**
**-హస్తిన పెద్దల సూచనలతో మంత్రి వర్గ విస్తరణకు అడుగులు**
**-రెడ్డి, బిసి, ఎస్సీ, మైనార్టీ లకు కొత్త మంత్రి వర్గంలో అవకాశం**
**-రేపు గవర్నర్ అందుబాటులో ఉండాల్సిందిగా కోరిన ప్రభుత్వం**

హైదరాబాద్, జూన్ 7:ంతో కాలంగా ఎదురు చూస్తున్న మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ పెద్దలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం .. దీంతో రేపే కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేతలు అంటున్నారు.. ఇప్పటికే గవర్నర్ రేపు అందుబాటులో ఉండాల్సిందిగా ప్రభుత్వం గవర్నర్ కార్యదర్శికి సమాచారం ఇచ్చింది. ఇక హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కొత్త మంత్రుల ఎంపిక కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీనియర్ మంత్రులతో, టిపిసిసి అధ్యక్షుడితో మంతనాలు జరుపుతున్నారు.. ఇదే విషయంపై శుక్రవారం నాడు రేవంత్ తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ తో రెండు గంటల పాటు చర్చలు జరిపారు.. హైకమాండ్ మంత్రి వర్గ విస్తరణపై తెలిపిన అభిప్రాయాలను రేవంత్ తో మీనాక్షి పంచుకున్నారు.. ఇక రేవంత్ మంత్రి వర్గంలో ఆరుగురికి చోటు ఉండగా ప్రస్తుత విస్తరణలో ముగ్గురికి లేదా నలుగురికి అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం .. కొత్త మంత్రి వర్గంలో రెడ్డి, ఎస్సీ, బిసి, మైనార్టీలకు చోటు దక్కవచ్చని అంటున్నారు.. దీనిపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

# కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల అబద్దాలు చెప్పారు

**-సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తుమ్మల**

హైదరాబాద్ జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కాళేశ్వరం వివాదంలోకి తనను లాగుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల అబద్దాలు చెప్పారని.. సబ్ కమిటీకి కాళేశ్వరానికి సంబంధం లేదని పేర్కొన్నారు. మేడిగడ్డకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని తెలిపారు. ఈటల రాజేందర్ చేసిన ప్రకటన అవాస్తవమని.. కమిషన్ ముందు అబద్దాలు చెప్పాల్సిన అవసరం ఏంటని.. ప్రశ్నించారు. ఈటెల తన వాంగ్మూలాన్ని అనాలోచితంగా ఇచ్చారా లేక ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయా అని అడిగారు.తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని పేర్కొన్నారు. తాను సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తెలిపారు. కాళేశ్వరంపై సబ్‌కమిటీ ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని.. అందుకు సంబంధించిన వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చామని.. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే కమిషన్ వేశారని పేర్కొన్నారు.

**బీజాపూర్ నేషనల్‌పార్కులో మరో భారీ ఎన్‌కౌంటర్..**

# ఐదుగురు మావోయిస్టులు మృతి



ఛత్తీస్‌గఢ్, జూన్ 7: అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్రనేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది.

బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు.

బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.

# గ్రీన్ కో ఎనర్జీ పవర్ మహా అద్భుత ప్రాజెక్ట్ : డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్, జూన్ 7: కర్నూలు జిల్లా, ఓర్వకల్ మండలంలో గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మించడం మహా అద్భుతమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రాజెక్టును నిర్ణీత సమయంలో పూర్తి చేయడం పట్ల కంపెనీ మేనేజ్మెంట్ ని అభినందించారు.

ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మొట్టమొదటిగా గ్రీన్ కో ఎనర్జీ పవర్ ప్రాజెక్టు నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, గ్రీన్ కో కంపెనీ యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రాజెక్ట్ యాజమాన్యంతో కలిసి ప్రాజెక్టును సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రీన్ కో ఇంటిగ్రేడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు నసందర్శించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి రావడం జరిగిందన్నారు.

దేశ వ్యాప్తంగా పవర్ కంజక్షన్, పొల్యూషన్ విపరీతంగా పెరిగింది. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా ఖర్చు,కలుషితం పెరుగుతుంది అన్నారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ పెంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడికి రావడం జరిగిందన్నారు. దేశంలో వివిధ ప్రభుత్వాలు గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ లు నిర్వహణ చేస్తున్నారు అని తెలిపారు. 2025 తెలంగాణలో కూడా గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ తీసుకో రావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం గుర్తు చేశారు. మొత్తం 20 వేలమెగావాట్ల గ్రీస్ ఎనర్జీ ప్రొడక్షన్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాము అన్నారు. లక్షల కోట్లు ఖర్చు చేసి పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఒప్పదాలు చేసుకున్నామనీ వెల్లడించారు. గ్రీస్ కో కంపెనీవారు అనుకున్న సమయంలో ప్రాజెక్ట్ పూర్తి చేసి కరెంట్ ఉత్పత్తి చేస్తుంది. ఏ విధంగా పవర్ ప్రొడక్షన్ జరుగుతుందో తెలుసుకోవడకి ఇక్కడి రావడం జరిగిందన్నారు.

సోలార్ ద్వారా 4వేల మెగావాట్ల విద్యుత్తు,విండ్ హైడ్రా ద్వారా 2 వేల గ్రీన్ ఎనర్జీ ఇక్కడ నుంచి ఉత్పత్తి చేస్తుంద న్నారు. గ్రీన్ కో కంపెనీని అభినందిస్తున్నాను, పారిశ్రామిక వేతలు ఇలాంటి ప్రాజెక్ట్ తీసుకొని రావడం దేశ సంపద పెరిగేందుకు కారణం అవుతుందన్నారు. విద్యుత్ సరఫరా ద్వారా దేశ జీడీపీ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తో పాటు గ్రీన్ కో ప్రాజెక్ట్ యాజమాన్యం చలమ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మూసీ పరివాహక ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలి : చెరుపల్లి సీతారాములు

నల్గొండ, జూన్ 7:మూసీ నది కాలుష్యాన్ని ప్రక్షాళన చేసి, పరివాహక ప్రాంతానికి గోదావరి జలాలను అందించాలని సీపీఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాలలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరునూరైనా మూసీ ప్రక్షాళన పూర్తి చేస్తామని తెలిపారు. మూసీ ప్రక్షాళన కోసం రూ. 1,50,000 కోట్లు కేటాయిస్తామన్నారు. అవి మూసీ సుందరీకరణ పనుల పేరుతో కాకుండా కాలుష్య నివారణకు కృషి చేసి గోదావరి జలాలను అందించాలని కోరారు.

రామన్నపేటలో అదానీ గ్రూప్ చేపట్టే అంబుజా సిమెంట్ కంపెనీ విషయంలో ఆ మండలంతో పాటు చిట్యాల మండల ప్రజల అభిప్రాయ సేకరణ మీటింగ్‌లో ముక్తకంఠంతో వ్యతిరేకించి, నిరసనలు వ్యక్తం చేస్తే ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి ప్రకటనలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆసరా పెన్షన్ రూ.4 వేలు, ప్రతి మహిళకు నెలకు రూ. 2,500లు ఇవ్వాలన్నారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు పనులు వేగవంతం చేయటంతో పాటు ఇతర ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్, మండల నాయకులు ఐతరాజు యాదయ్య, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, జిట్ట స్వామి, కృష్ణ పాల్గొన్నారు.

# తెలంగాణకు ఇక ఐదురోజులు వర్షాలే..!

హైదరాబాద్, జూన్ 7:రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో వర్షాలు కురిశాయి. ప్రస్తుతం వర్షాలు ముఖం చాటేయడంతో.. మళ్లీ ఎండలు మళ్లీ దంచికొడుతున్నాయి. భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ద్రోణి బలపడిందని పేర్కొంది.

ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో నగుట సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. సోమవారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

మంగళవారం నాడు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. బుధవారం నాడు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# తెలంగాణ ఫిలిం చాంబర్ కొత్త కార్యవర్గం..



హైదరాబాద్, జూన్ 7:తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా సినీ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సునీల్ నారంగ్ ఎన్నికయ్యారు. జూన్ 7న హైదరాబాద్‌లో తెలంగాణ ఫిలిం చాంబర్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫిలిం చాంబర్‌కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్స్‌గా రవీంద్ర గోపాల్ , కే. ఉదయ్ కుమార్ రెడ్డి ఇద్దరు ఎన్నికయ్యారు. సెక్రటరీగా శ్రీధర్ వీఎల్, జాయింట్ సెక్రటరీగా చంద్ర శేఖర్ రావు.జే ఎంపికయ్యారు. బీ.సత్యన్నారాయణ గౌడ్‌ను ట్రెజరర్ ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా 14 మంది ఎన్నికయ్యారు.

తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సునీల్ నారంగ్ మీడియాతో మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సినిమాను ఆపే దమ్ము ఎవరికీ లేదని అన్నారు. సినీ సమస్యలపై ఒక కమిటీ వేశామని.. కమిటీ రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఇండస్ట్రీలో ఆ నలుగురు అనేది ఇపుడు లేదని.. అది 10 సంవత్సరాల క్రితం ఉండేదన్నారు. సినీ ఇండస్ట్రీలో ఇప్పుడు చాలా మంది యాక్టివ్?గా ఉన్నారని చెప్పారు.

సెక్రటరీ శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ.. 2016 నుంచి మేము పర్సంటేజ్ గురించి పోరాడుతున్నామని పేర్కొన్నారు. సింగిల్ స్క్రీన్ థియేటర్స్ బంద్ అని మేం ఎప్పుడు చెప్పలేదని, పవన్ కళ్యాణ్ సినిమా కోసం థియేటర్స్ అన్ని ఖాళీగా ఉంచామని తెలిపారు.

జనవరి నుంచి ఇప్పటి వరకు కేవలం 3 సినిమాలే హిట్ అయ్యాయని.. ఇలావుంటే మా పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. హీరోలు రెండు సంవత్సరాలకు ఒక సినిమా చేస్తుంటే థియేటర్స్ ఎలా నడుస్తాయని ప్రశ్నించారు. హీరోలు ఎక్కువ సినిమాలు చెయ్యాలని కోరారు.

# ఓఈసిడి సదస్సు నుంచి డైరెక్టర్ కేశవులను తొలగించాలి

**-గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ధారావత్ డాక్టర్ రాజేష్ నాయక్**



హైదేరాబాద్ జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )(; గత ప్రభుత్వ కాలం నుంచి తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ ఎండిగా 10 ఏళ్లు కొనసాగిన డాక్టర్ కేశవులు అక్రమాలు, అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ధారావత్ డాక్టర్ రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈనెల 9 నుంచి 13 వరకు జరిగే ఓఈసీడి అంతర్జాతీయ సదస్సు నుండి సైతం ఇతను తొలగించాలని ఆయన కోరారు. శనివారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ కేశవులు నిబంధనలకు విరుద్ధంగా జీవోలు తెచ్చుకొని డిప్యూటేషన్ పై పదేళ్లుగా ఓఈసిడి( ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోపరేషన్ అండ్ డెవలప్మెంట్) డైరెక్టర్ గా, సీడ్ కంపెనీ ఎండిగా కొనసాగుతున్నాడని తెలిపారు. గత ప్రభుత్వంలోని మంత్రులు పోచారం శ్రీనివాస్, నిరంజన్ రెడ్డి లకు లక్షలలో డబ్బులు ముట్ట చెప్పి ఈ పదవుల్లో కొనసాగినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇతని లీలలు తెలిసిన ముఖ్యమంత్రి, సీడ్ కంపెనీ ఎండి పదవిని తొలగించిన, ఓఈసిడి డైరెక్టర్ గా మాత్రం కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపారు. ఈ సంస్థ సదస్సులు పేరిట దాదాపు 20 దేశాలు తిరిగి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. కనుక ఇతని అవినీతిపై వ్యవసాయ యూనివర్సిటీ విసి, వ్యవసాయ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ లను కలిసినట్లు తెలిపారు. ఈ శాఖ ఆఫీసు నుండి తన ఇంటి ఉద్యోగులకు జీతాలు సైతం చెల్లిస్తున్నట్లు తమ వద్ద ఆధారాలున్నాయన్నారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరపాలని కోరారు.

# గుండ్రేవుల ప్రాజెక్టుకు సహకరించండి..

**-తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కోరిన ఏపీ కాంగ్రెస్ నేతలు**



హైదరాబాద్, జూన్ 7:కర్నూలు జిల్లాలో నిర్మంచ తలపెట్టిన గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి తమవంతుగా సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కర్నూలు జిల్లా కాంగ్రెస్ నేతలు కోరారు.

ఓర్వకల్లు మండలం లోని గ్రీన్ కో పవర్ ఎనర్జీ ప్రాజెక్టు సందర్శన నిమిత్తం శనివారం ఆయన కర్నూలుకు రాగా స్థానిక టోల్గేట్ సమీపంలో కర్నూలు జిల్లా కాంగ్రెస్ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు ఏఐసీసీ శాశ్వత ఆహ్వానితులు గిడుగు రుద్రరాజుకి నంద్యాల డిసిసి అధ్యక్షులు జె లక్ష్మీ నరసింహ యాదవ్, కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

నంద్యాల జిల్లా పిన్నాపురం సోలార్ పవర్ ప్లాంట్ పర్యవేక్షణకు కర్నూల్ మీదుగా వెళుతున్న భట్టి విక్రమార్కకు ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు పుల్లూరు టోల్ ప్లాజా వద్ద పూలమాలలతో, శాలువాలతో ఘనంగా స్వాగత సన్మానం పలికారు. ఈ సందర్భంగా గుండ్రేవుల ప్రాజెక్టును త్వరగా పూర్తిచేస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు నీటి కష్టాలు తీరుతాయని ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ నాయకులు అనంతరత్నం భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించారు. స్వాగతం పలికిన వారిలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేంద్ర నాయుడు, నంద్యాల డిసిసి ప్రధాన కార్యదర్శి రజాక్ వలి కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, జిల్లా కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు పోతుల శేఖర్, ఐ ఎన్ టి యుసి ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, కర్నూల్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి హైమావతి, గోవిందు, తిరుపాలు శ్రీనివాసులు మొదలగు నంద్యాల కర్నూల్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.




# మెదడు కణితి సమస్యకు పూర్తి చికిత్స లేదు !

## (08 జూన్ "ప్రపంచ మెదడు కణితి (బ్రెయిన్ ట్యూమర్) దినం" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా 08 జూన్ రోజున "ప్రపంచ మెదడు కణితి దినం (వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే)" పాటించుట 2000 సంవత్సరం నుంచి ప్రారంభమైంది. మెదడు కణితి లేదా బ్రెయిన్ ట్యూమర్ లేదా లంప్స్ లేదా గడ్డల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిగ్రస్థులకు భరోసా ఇవ్వడం నిరంతరం కొనసాగాలి. 2019 అంచనాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 3.40 లక్షల మెదడు కణితి రోగులు, 2.27 లక్షల బ్రెయిన్ ట్యూమర్ కారం మరణాలు నమోదు అయ్యాయి.

భారత్‌లో సాలీనా దాదాపు 28,000 కేసులు, 24,000 మరణాలు జరుగుతున్నాయి. భారత్‌లో 2 శాతం వరకు మెదడు కణితి సమస్యలు వస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. కేంద్ర నాడీ మండల సమస్యగా గుర్తించబడిన బ్రెయిన్ ట్యూమర్ సమస్యలు రాకుండా జాగ్రత్త పడడంలో తరుచుగా పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమైన మార్గమని గమనించాలి.

### బ్రెయిన్ ట్యూమర్‌కు ప్రధాన కారణాలు:

మెదడులోని ఏదో ఒక భాగంలో అసాధారణంగా కణజాలం పెరగడంతో కణితులు లేదా ట్యూమర్స్ ఏర్పడి తీవ్ర సమస్యగా ఉత్పన్నం అవుతుంది. మెదడు కణితి సమస్యలకు స్పష్టమైన కారణాలు ఏమీ ఊహించలేము. అనువంశిక, రేడియో (ఎక్స్ కిరణాలు) కిరణాలు సోకడం, పురుగు మందులకు గురి కావడం, ప్రమాదకర రసాయనాల సమీపాన పని చేయడం లాంటి కారణాల వల్ల మెదడు కణితి సమస్యలు రావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అన్ని వయస్సుల వారికి మెదడు కణితి సమస్యలు రావచ్చని, 10 ఏండ్ల లోపు పిల్లలు, 50 ఏండ్లకు పైబడిన వయోజనులకు ఈ సమస్య ఎక్కువగా రావచ్చు మెదడు కణితి సమస్య వల్ల 9 – 12 మాసాల్లో మరణం సంభవించవచ్చని, కొద్ది రోగులు మాత్రమే 3 ఏండ్ల వరకు బతకవచ్చని తేలింది.

### మెదడు కణితి రోగ లక్షణాలు – చికిత్సా మార్గాలు :

బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి లక్షణాల్లో తీవ్రమైన తలనొప్పి, వణకడం, వాంతులు, జ్ఞాపకశక్తి సమస్యలు, నీరసం, మూర్ఛలు, నిలబడలేక పోవడం, నడకలో ఇబ్బందులు, మాటలో తత్తరపాటు, మింగడంలో సమస్యలు, దృష్టి సమస్యలు లాంటివి కనిపిస్తాయి. మెదడు కణితి గుర్తించడంలో ఎంఆర్ఐ, సిటి స్కాన్, సెరిబ్రల్ ఆంజియోగ్రామ్‌లను వాడతారు.

కణితుల పరిమాణం, గ్రేడ్, దశ, లొకేషన్, స్వభావాలను బట్టి వైద్యం అందిస్తారు. రేడియోషన్, కీమోథెరపీ, ఇమ్యూనోథెరపీ, స్టీరాయిడ్స్ వాడకం, మెదడులోని అదనపు ద్రవాలను తొలగించడం లాంటి చికిత్సలు చేస్తారు. శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించే అవకాశం కూడా ఉంటుంది.

కణితులు ముదిరితే జీవితకాలాన్ని కొంత వరకు పెంచవచ్చని, పూర్తి చికిత్సకు అవకాశం లేదని తెలుసుకోవాలి. మనసుకు, దేహానికి వారధిగా పని చేస్తున్న మెదడును తరుచుగా పరీక్షలు చేయించుకుంటూ చురుకైన, సరళమైన, మంచి అలవాట్లు కలిగిన జీవన విధానాన్ని అలవర్చుకుందాం, ఆరోగ్యంగా కొనసాగుదాం.

–డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఐడీవై-2025 సమాచారం కోసం పెరిగిన ఆసక్తి... అధికారుల సంసిద్ధత కోసం కార్యశాల

న్యూఢిల్లీ, జూన్ 7:పదకొండో అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐడీవై)– 2025ను అందరికీ చేరువ చేయాలన్న ఉద్దేశంతో ఒక ఉన్నత స్థాయి కార్యశాలను ఆయుష్ మంత్రిత్వ శాఖ నిన్న (జూన్ 5న) దృశ్య మాధ్యమం ద్వారా నిర్వహించింది. ఈ కార్యశాల నిర్వహణలో సమాచార, ప్రసార శాఖ సహకారాన్ని అందించింది. ప్రభుత్వానికి చెందిన వివిధ విభాగాల నుంచి 400 మందికిపైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున నిర్వహించనున్న యోగా దినోత్సవాలకు సంబంధించి తాజా సమాచారం ఎప్పటికప్పుడు లభించాలన్న ప్రజల కోరిక మేరకు ఈ అంశంపై కార్యశాల ప్రధానంగా దృష్టి సారించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2014లో ఐక్యరాజ్యసమితి గుర్తించి ఇప్పటికి పదేళ్లు పూర్తికావడం చరిత్మాత్మక సందర్భం. ఆయుష్ శాఖ కార్యదర్శి శ్రీ వైద్య రాజేశ్ కొటేచా ఈ కార్యశాలకు అధ్యక్షత వహించారు. వేర్వేరు మంత్రిత్వ శాఖలు, విభాగాలకు చెందిన 400 మందికి పైగా ప్రతినిధులు ఈ కార్యశాలలో పాల్గొన్నారు. "యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్'' అనే ఆశయాన్ని సాధించుకొందామనే ఈ సంవత్సరం ఇతివృత్తానికి భారత ప్రభుత్వం సమష్టిగా కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం చాటింది. కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి సమాచార, ప్రసార శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సి. సెంథిల్ రాజన్, ఆయుష్ శాఖ సంయుక్త కార్యదర్శి మోనాలిసా దాష్ సహా ఉన్నతాధికారులు ప్రసంగించడం, చర్చలకు సారథ్యం వహించడంతో పాటు వివిధ ప్రసార మాధ్యమాలు ఏయే తరహా వ్యూహాలను పరస్పర సహకారంతో అమలుచేయాలన్నదీ చర్చించారు.

కార్యశాలలో మొదట ఆయుష్ కార్యదర్శి శ్రీ వైద్య కొటేచా ప్రసంగించారు. ఆయన ప్రధానమంత్రి విశాల ద?ష్టికోణాన్ని గురించీ, అంతర్జాతీయ యోగా దినోత్సవానికి దేశ విదేశాల్లో ఆదరణ అంతకంతకు పెరుగడం గురించీ చెప్పారు. "అంతర్జాతీయ యోగా దినోత్సవం ఇక క్యాలండర్‌లో ఒక తేదీగానే మిగిలిపోవడం లేదు.. అది మానవ శ్రేయస్సు, ఐకమత్యం, సద్భావనలను పెంపొందించడానికి పది సంవత్సరాల నుంచి కొనసాగుతున్న ఉద్యమంగా మారింది. దేశంలో నలుమూలలా పౌరులందరినీ కలుపుకొని ముందుకు సాగిపోతూ, శారీరక పటుత్వాన్ని ఓ పండుగగా అందరం జరుపుకోవాలని చాటిచెప్పేందుకు మనకు లభిస్తున్న ఒక సావకాశమే ఐడీవై– 2025. మొత్తం ప్రభుత్వం కదిలివస్తూ, ప్రసార మాధ్యమాలన్నీ ఒక్క తాటి మీద నిలబడితే, ఈ ప్రపంచ స్థాయి ఉద్యమంలో దేశంలోని పౌరులంతా ఏకం అయ్యేటట్లుగా మనం చూడవచ్చును'' అని శ్రీ కొటేచా అన్నారు. ప్రజారోగ్యంలో మార్పును తీసుకురావడానికీ, సాంస్కృతిక దౌత్యానికి సైతం ఒక సాధనంగా యోగా ఉపయోగపడుతోందని, ఈ క్రమంలో నివారణ ప్రధాన ఆరోగ్యసంరక్షణ, సంపూర్ణ శ్రేయస్సులను సాధించాలంటే యోగాను అనుసరించాలన్న భావన బలపడుతోందని కూడా ఆయన వివరించారు.

కార్యక్రమంలో శ్రీ సి. సెంథిల్ రాజన్ మాట్లాడుతూ, విభిన్న ప్రసార మాధ్యమాలు కలిసికట్టుగా వాటి వంతు పాత్రను పోషించడం ముఖ్యమని, ప్రజలంతా ఉత్సాహంగా ముందుకు వచ్చి యోగా దినోత్సవంలో పాలుపంచుకొనేటట్లు వారిలో చైతన్యాన్ని కలిగించడానికి ఆసక్తికరమైన కథలను చెప్పే పద్ధతిలోనూ, పౌరులు వారంతట వారు చొరవ తీసుకొనే లాగానూ, దృశ్య మాధ్యమాన్ని వినియోగిస్తూనూ జాగృతపరచడానికి ప్రాధాన్యాన్ని ఇవ్వాలని సూచించారు. ఐడీవై సందేశాన్ని వీలయినంత ఎక్కువ మందికి చేరవేయడానికి రక రకాలైన పద్ధతుల్లో, సమన్వయ ప్రణాళికలతో సాగాలని మోనాలిసా దాష్ ప్రధానంగా చెప్పారు. వివిధ మంత్రిత్వ శాఖలు అమలుచేస్తున్న కార్యక్రమాలతోపాటు యోగాను జనబాహుళ్యం వద్దకు చేర్చడానికి ఎలాంటి వ్యూహాలను అవలంబించవచ్చో తీర్మానించుకొనేందుకు నిర్వహించిన మేధోమథన సమావేశాల తాలూకు పురోగతిని సమీక్షించడానికీ, జూన్ 21 లోపల దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన ప్రచార ఉద్యమం ఏకరీతిన సాగేటట్లు చూడటానికీ ఒక వేదికగా ఈ కార్యశాల ఉపయోగపడింది. యోగాభ్యాసాన్ని సమాజంలో అంతిమ వరుసలో ఉన్న వారి వద్దకు కూడా తీసుకుపోవాలనీ, గిరిజన ప్రాంతాలు, పట్టణాలకు చుట్టుపక్కల ఉండే ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు, ఇతరత్రా సముదాయాలకు చెందిన వారు యోగా పట్ల శ్రద్ధ పెట్టేలా ఇటు క్షేత్ర స్థాయి లంకెలు, అటు డిజిటల్ మాధ్యమం.. వీటి ద్వారా యోగా సంబంధిత కార్యక్రమాలు, యోగా వల్ల కలిగే ప్రయోజనాల సారాన్ని ప్రచారం చేయాలనీ ఈ కార్యశాలలో ప్రధానంగా చెప్పారు.

ఈ నెల 21కి ఇంకా రెండు వారాలే మిగిలాయి..యోగాను చరిత్రాత్మకంగా, సమాజంలో అందరినీ కలుపుకొని, చక్కని ఫలితాన్ని పొందే ఉత్సవంలా జరుపుకోవడానికి అనువుగా రంగాన్ని సిద్ధం చేస్తున్నారు. ప్రపంచానికి భారత్ అందించిన కానుకే యోగా. యోగాభ్యాసం ఆరోగ్యాన్ని, శాంతిని, సద్భావనను కోరుకొనే లక్షలాది ప్రజానీకాన్ని ఏకతాటి మీదకు తెచ్చింది.

## దేశం కోసం ఆధునిక మౌలిక సదుపాయాలను అందించడంలో తిరుగులేని నిబద్ధతకు ప్రశంసలు

న్యూఢిల్లీ, జూన్ 7:చినాబ్ రైలు వంతెన నిర్మాణంలో పాలుపంచుకున్న వారిలో కొందరితో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు భేటీ అయ్యారు. దేశ ప్రజలకు ఆధునిక మౌలిక సదుపాయాలను నిర్మించడంలో తిరుగులేని నిబద్ధతను కనబరిచారంటూ వారిపై శ్రీ మోదీ ప్రశంసలు కురిపించారు.

"చినాబ్ రైలు వంతెన నిర్మాణంలో పాలుపంచుకున్న వారిలో కొందరిని ఈ రోజు కలుసుకొని, వారితో మాట్లాడాను. వారు భారత్‌లో వివిధ ప్రాంతాలకు చెందినవారు. తోటి భారతీయుల కోసం ఆధునిక మౌలిక సదుపాయాలను సమకూర్చడంతో తిరుగులేని తమ సంకల్ప బలాన్ని వారు చాటారు. తమకు ఎదురైన అనుభూతులను వివరించారు.. ఎన్నో సవాళ్లను కూడా వారు ఎదుర్కొన్నారు. పూర్తి చేసిన పనిని చూసి కుటుంబసభ్యులు ఎంతగా గర్వపడుతున్నదీ వారు నాతో పంచుకున్నారు."

# 'వికసిత్ భారత్' సాధనలో వారిది కీలక పాత్ర: ప్రధాని

న్యూఢిల్లీ, జూన్ 7:భారతదేశ యువత ఒడిసిపట్టుకున్న ప్రపంచస్థాయి విజయాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ప్రధానంగా చెప్పారు. వారు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన అన్నారు. క్రియాశీలత్వం, నూతన ఆవిష్కరణ, దృఢనిశ్చయం.. వీటికి ప్రతీకలుగా వారు నిలిచారని ఆయన అభివర్ణించారు. యువశక్తీ, సంకల్పం.. ఇవి గత పదకొండు సంవత్సరాలుగా దేశ పురోగతికి వెన్నుదన్నుగా నిలిచాయని ఆయన అన్నారు.

అంకుర సంస్థలు, విజ్ఞానశాస్త్రం, క్రీడలు, సంఘసేవ, సంస్కృతి సహా వివిధ రంగాల్లో యువ భారతీయులు విశేష సేవలను అందించారని శ్రీ మోదీ అన్నారు. "గత 11 సంవత్సరాల్లో, ఊహకైనా అందని ఘనకార్యాలను యువత సాధించిన ప్రశంసాయోగ్య సందర్భాలను మనమంతా గమనించాం'' అని ఆయన అన్నారు.

యువతకు సాధికారత కల్పన లక్ష్యంగా ప్రభుత్వం గత 11 సంవత్సరాల్లో అమలు చేసిన విధానాలు గణనీయ మార్పునకు కారణమయ్యాయని ప్రధాని శ్రీ మోదీ స్పష్టంచేశారు. ఒక దేశం చేయగలిగిన అత్యంత శక్తిమంతమైన పని ఆ దేశ యువతకు సాధికారతను కల్పించడమేనన్న దృఢ విశ్వాసం ప్రాతిపదికగా 'స్టార్టప్ ఇండియా', 'స్కిల్ ఇండియా', 'డిజిటల్ ఇండియా'లతో పాటు 'జాతీయ విద్యావిధానం-2020' వంటి ప్రభుత్వ కార్యక్రమాలు రూపొందాయని శ్రీ మోదీ వివరించారు.

వెనుకటి 11 సంవత్సరాల్లో, యువతకు సాధికారతను కల్పించడానికి ప్రభుత్వం నిరంతరంగా ప్రయత్నిస్తూ వస్తోందని ప్రధానమంత్రి తెలిపారు. నూతన విద్యావిధానం, నైపుణ్యాల అభివృద్ధి, అంకుర సంస్థలపై దృష్టిని కేంద్రీకరిస్తుండటంతో, 'అభివృద్ధి చెందిన భారత్' సంకల్ప సాధనలో యువత ప్రధాన భాగస్వాములుగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.

యువశక్తిని బలోపేతం చేసేందుకు సాధ్యమైన అన్ని అవకాశాలనూ ప్రభుత్వం కల్పిస్తూనే ఉంటుందని శ్రీ మోదీ చెప్పారు.

"మన దేశ యువత ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకొంది. చైతన్యం, నూతన ఆవిష్కరణలు, సంకల్పం.. వీటికి మారుపేరుగా మన యువ శక్తి నిలిచింది. మన యువత సాటిలేని శక్తితోనూ, దృఢవిశ్వాసంతోనూ భారత్ వృద్ధి దూసుకుపోయేటట్లుగా చేస్తోంది.

గడచిన 11 సంవత్సరాల్లో, అంకుర సంస్థలు, విజ్ఞానశాస్త్రం, క్రీడలు, సంఘసేవ, సంస్కృతి, తదితర అనేక రంగాల్లో అనూహ్య విజయాలను యువత సాధించిన ప్రశంసార్హ సందర్భాలను మనం చూశాం.

గత 11 సంవత్సరాలు యువత సాధికారత కల్పనకు ఉద్దేశించిన విధానంలోనూ, కార్యక్రమాలలోనూ నిశ్చయాత్మక దృక్పథాన్ని ప్రవేశపెట్టాయి. ఒక దేశం చేపట్టదగిన అత్యంత శక్తిమంతమైన పని యువతకు సాధికారతనను కల్పించడమేనన్న దృఢ విశ్వాసంలో నుంచే 'స్టార్టప్ ఇండియా', 'స్కిల్ ఇండియా', 'డిజిటల్ ఇండియా'లతో పాటు 'జాతీయ విద్యావిధానం-2020' వంటి ప్రభుత్వ కార్యక్రమాలు పుట్టాయి.

వికసిత్ భారత్‌ను ఆవిష్కరించే దిశగా సాగుతున్న ప్రయత్నాలను మన యువతరం బలపరుస్తూనే ఉంటుందని నేను నమ్ముతున్నాను.

"వెనుకటి 11 సంవత్సరాల్లో మా ప్రభుత్వం యువశక్తికి సాధికారతను ఇవ్వడానికి అదే పనిగా క?షి చేస్తూవచ్చింది. కొత్త విద్యావిధానంతో పాటు నైపుణ్యాభివృద్ధి, అంకుర సంస్థలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో, మన యువతీయువకులు 'వికసిత్ భారత్' సంకల్పంలో ముఖ్య భాగస్వాములయ్యారు. ప్రస్తుతం దేశ యువత దేశ నిర్మాణంలో అగ్రగామి భూమికను పోషిస్తూ ఉండడం మాకు అత్యంత సంతోషాన్ని కలిగిస్తోంది.

"మన యువశక్తి రాణించడానికి సాధ్యమైనన్ని అవకాశాలను వారికి మేం కల్పిస్తూనే ఉంటాం. వికసిత్ భారత్‌ను సాకారం చేయడంలో వారిది కీలక పాత్ర.

# సెకండరీ గ్రేడ్ టీచర్లకు బదిలీలు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి




కర్నూలు జూన్ 7: ఉపాధ్యాయ సంఘాలతో చర్చ జరిగిన సందర్భంగా విద్యా శాఖ అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం సెకండరీ గ్రేడ్ టీచర్లకు బదిలీలను మాన్యువల్ కౌన్సిలింగ్ కాకుండా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని నిర్ణయం వెలువడడంతో శనివారం కర్నూలు ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక కర్నూలు జిల్లా కన్వీనర్ సేవా లాల్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 8 సంవత్సరాల కాలం పూర్తయి కంపల్సరీ బదిలీ కావలసిన 1500మందికి పైగా టీచర్లు, మొత్తం 3500లకు పైగా ఖాళీలను ప్రాధాన్యత పరంగా వెబ్ సైట్ లో పొందుపరచాలన్నారు. ఈ ప్రాధాన్యత క్రమంలో పొరపాటు జరిగితే ఆ టీచర్ నష్టపోతారని చెప్పారు. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కృష్ణా రెడ్డి సెకండరీ గ్రేడ్ టీచరులు అందరికీ జిల్లాపై పూర్తి అవగాహన ఉండటం సాధ్యం కాదన్నారు. కాబట్టి మాన్యువల్ కౌన్సిలింగ్ మంచిదన్నారు. యు టీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ వెబ్ కౌన్సిలింగ్ అనేది సెకండరీ గ్రేడ్ టీచర్లకు ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు పూర్తిగా నష్టదాయకమని పేర్కొన్నారు.

కావున ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఆదివారం ఉదయం 9 గంటలకు కర్నూలు జిల్లా విద్యాధికారి కార్యాలయంను ముట్టడి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర నాయకులు ఆప్టా కాకి ప్రకాష్ రావు, అపస్ సత్యనారాయణ ప్రకటించారు. కావున కర్నూలు జిల్లా విద్యాధికారి కార్యాలయం ముట్టడికి నంద్యాల, కర్నూలు జిల్లాల నుండి మహిళా ఉపాధ్యాయులు తరలిరావాలని, అధిక సంఖ్యలో హాజరై వెబ్ కౌన్సిలింగ్ విధానంపై వ్యతిరేకతను ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. కర్నూలు జిల్లా విద్యాధికారి కార్యాలయంను ముట్టడి చేస్తామని నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఆర్ టి యు నాయకులు కృష్ణారెడ్డి, ధనుంజయ, రామపక్కి రెడ్డి, చాంద్ బాషా, రవి ప్రకాష్, రామక్రిష్ణ యు టి ఎఫ్ నాయకులు రవి కుమార్, నవీన్ పాటిల్, హేమంత్ కుమార్ సురేష్ కుమార్, ఎస్ టి యు నుండి గోకారి, జనార్ధన్, మౌలాలి, అజమ్ భాషా అపస్ నుండి నాగిరెడ్డి, నాగస్వామి ఆప్టా నుండి మధుసూదన్ రెడ్డి, సేవా లాల్ నాయక్, రాజసాగర్, రఫీ ఎస్ జి టి ఎఫ్ నుండి లక్ష్మయ్య, రాజ శేఖర్ వై ఎస్ ఆర్ టి ఎ నుండి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అందరికీ ఆత్మీయ ఆహ్వానం




నైజీరియన్ - అమెరికన్ రచయిత్రి
చిమమండా న్గోజి అడిచె
"ఫెమినిస్ట్ మేనిఫెస్టో - ప్రసంగాలు"
పి. సత్యవతి తెలుగు అనువాదం
పరిచయ కార్యక్రమం

తేది : 15 జూన్, 2025
సమయం : సా॥ 6 గ॥లకు
స్థలం : నాగాల్యాండ్స్, సీతారామపురం, విజయవాడ.

ఆత్మీయ వక్తలు : నండూరి రాజగోపాల్ గారు
బండ్ల మాధవరావు గారు
జి. లక్ష్మి గారు
వి. ప్రతిమ గారు
కొండవీటి సత్యవతి గారు
ఆత్మీయ స్పందన : పి. సత్యవతి గారు

★ సాహితీ స్నేహ బృందం, విజయవాడ
★ రుద్రమ ప్రచురణలు, వరంగల్లు


## నీటి కుంటలో పడి బాలిక మృతి

కర్నూల్ జూన్ 7: ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి బాలిక మృతిచెందిన సంఘటన శనివారం కర్నూలు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే? చిప్పగిరి మండలం, దౌల్తాపురం గ్రామానికి చెందిన రూప (10) ఉదయం పొట్టేలును మేపేందుకు సమీపంలోని పొలాల్లోకి వెళ్ళింది. బాలిక గ్రామానికి దగ్గరలో ఉన్న నీటికుంటలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి అందులో పొరపాటున పడి మరణించినట్టు గ్రామస్థులు తెలిపారు. బాలిక తండ్రి బాలు ఆటో డ్రైవర్, తల్లి శకుంతల వ్యవసాయ కూలీ. వీరికి ముగ్గురు కూతుర్లు. పెద్ద కూతురు రూప 5వ తరగతి చదువుతుంది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

మండల కేంద్రమైన కోసిగిలో రైలు గేటు దాటుతూ ప్రమాదవశాత్తు రైలు ఢీకొని దుర్మరణం చెందిన సంఘటన చోటుచేసుకుంది. కోసిగి సిద్దప్ప పాళ్యంలో నివాసముండే జంపాపురం బసన్న (56) అనే వ్యక్తికి చెవులు సరిగా వినపడకపోవడంతో రైలు రాకను గమనించకుండా రైలు గేటు దాటుతుండగా ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు ఢీకొని మృతి చెందినట్లు ఆదోని రైల్వే ఆర్ పి ఎఫ్ సాయి సర్వేశ్వరావు తెలిపారు.

# ఉత్తరాఖండ్‌లో రోడ్డుపై హెలికాప్టర్ క్రాష్ ల్యాండింగ్



న్యూఢిల్లీ, జూన్ 7:ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రా మార్గంలో హెలికాప్టర్ ప్రమాదాలు కొనసాగుతున్నాయి. తాజాగా శనివారం ఉదయం కేదార్‌నాథ్‌కు యాత్రికులను తీసుకెళుతున్న ఒక ప్రైవేట్ సంస్థకు చెందిన హెలికాప్టర్ రుద్రప్రయాగ్ జిల్లాలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. గడిచిన నెల రోజుల వ్యవధిలో చార్‌ధామ్ మార్గంలో ఇది నాలుగో హెలికాప్టర్ సంబంధిత ఘటన కావడం గమనార్హం.

వివరాల్లోకి వెళితే, శనివారం ఉదయం సిర్సి హెలిప్యాడ్ నుంచి ఐదుగురు యాత్రికులతో ఒక ప్రైవేట్ హెలికాప్టర్ కేదార్‌నాథ్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే, బడాసు ప్రాంతంలో హెలికాప్టర్‌ను అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో హెలికాప్టర్ తోక భాగం విరిగిపోయింది. అయితే, ఈ ఘటనలో ఐదుగురు యాత్రికులతో సహా ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. ఫాటా, గుప్తకాశీలతో పాటు సిర్సి హెలిప్యాడ్ నుంచి కూడా కేదార్‌నాథ్‌కు యాత్రికులను హెలికాప్టర్ల ద్వారా చేరవేస్తుంటారు.

ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. "సిర్సి నుంచి ప్రయాణికులతో బయల్దేరిన హెలికాప్టర్, హెలిప్యాడ్‌కు బదులుగా రోడ్డుపై ముందుజాగ్రత్త చర్యగా ల్యాండ్ అయిందని ఉత్తరాఖండ్ సివిల్ ఏవియేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూసీఏడీఏ) సీఈఓ తెలియజేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)కు సమాచారం అందించాం. మిగిలిన కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయి'' అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాగా, గత 30 రోజుల్లో చార్‌ధామ్ యాత్రా మార్గంలో ఇది నాలుగో హెలికాప్టర్ ప్రమాదం. మే 8వ తేదీన గంగోత్రి సమీపంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు మరణించారు.

మే 12న బద్రీనాథ్ హెలిప్యాడ్ వద్ద ఒక హెలికాప్టర్ రెక్క అక్కడే ఉన్న వాహనాన్ని తాకడంతో ప్రమాదం తృటిలో తప్పింది.

ఇక మే 17న కేదార్‌నాథ్ ప్రాంతంలో ఉదయం సుమారు 11:50 గంటలకు ల్యాండ్ అవుతున్న సమయంలో ఒక ఎయిర్ అంబులెన్స్ తోక భాగం నేలను తాకడంతో ప్రమాదానికి గురైంది. ఆ ఘటనలో పైలట్, ఒక వైద్యుడు, నర్సింగ్ సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. వరుస ఘటనల నేపథ్యంలో యాత్రికుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఏపి సర్కారు మరో కొత్త పథకం..

**–స్త్రీనిధి నుంచి 4% వడ్డీకి రూ.లక్ష రుణం**
**–ఏడాదికి రూ.200 కోట్లతో ప్రతిపాదనలు**
**–పిల్లల చదువులకు భరోసా కల్పించే నిర్ణయం**

అమరావతి, జూన్ 7:కూటమి ప్రభుత్వం డ్వాక్రా మహిళల పిల్లల కోసం 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం' పేరుతో తక్కువ వడ్డీకి విద్యారుణం అందించనుంది. స్త్రీనిధి నుంచి కేవలం 4శాతం వడ్డీతో రూ.లక్ష రుణం అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఈ పథకం కోసం ఏటా రూ.200 కోట్లు కేటాయించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

డ్వాక్రా సభ్యులకు ప్రస్తుతం స్త్రీనిధి ద్వారా 11% వడ్డీతో రుణాలిస్తున్నారు. అయితే, పిల్లల విద్యాభ్యాసం కోసం ఎక్కువ వడ్డీకి అప్పులు చేసి తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే పేద కుటుంబాలు అప్పులపాలు కాకుండా తక్కువ వడ్డీకే స్త్రీనిధి ద్వారా విద్యారుణం అందించేందుకు సరికొత్త సంక్షేమ పథకానికి రూపకల్పన చేసింది.

ఈ పథకం కింద రూ.10 వేల నుంచి గరిష్ఠంగా రూ.లక్ష వరకు రుణం ఇస్తారు. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. కేజీ నుంచి పీజీ వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా త్వరలో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా అధికారులు కసరత్తు పూర్తి చేశారు.

### ఖర్చు వివరాలు చెప్పాల్సిందే..

పిల్లల విద్యాభ్యాసం కోసం తీసుకువస్తున్న ఈ పథకం దుర్వినియోగం కాకుండా అధికారులు నిబంధనలు కూడా సిద్ధం చేశారు. ఈ రుణం తీసుకున్న మహిళలు తమ పిల్లల చదువు కోసమే ఆ మొత్తాన్ని వినియోగించాలి. తీసుకున్న రుణంతో ఏం కొనుగోలు చేశామనే వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది.

స్కూలు, కాలేజీ ఫీజు చెల్లింపులు, పుస్తకాలు, యూనిఫాం, సైకిల్ కొనుగోలుకు అనుమతిస్తారు. విద్యారుణం ఖర్చుకు సంబంధించిన రసీదులను తల్లిదండ్రులు స్త్రీనిధి అధికారులకు అందించాలి. అదేవిధంగా తీసుకున్న రుణాన్ని 24 నెలల నుంచి గరిష్ఠంగా 36 నెలల వాయిదాలలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

## రెండో భారత్, మధ్యాసియా శిఖరాగ్ర సమావేశానికి అన్ని మధ్యాసియా దేశాల నాయకులకు ఆహ్వానించిన ప్రధాని

న్యూఢిల్లీ, జూన్ 7:కజకిస్థాన్, కిర్గిస్థాన్, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉజ్బెకిస్థాన్ దేశాల విదేశాంగ మంత్రులు ఈరోజు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు.

దిల్లీలో ఇవాళ జరిగిన 4వ భారత్–మధ్యాసియా సమావేశంలో జరిగిన సానుకూల, ఉత్పాదక చర్చల గురించి ఆయా దేశాలు మంత్రులు ప్రధానికి వివరించారు.

మధ్యాసియా దేశాలతో సంబంధాలు భారత్‌కు ఎల్లప్పుడూ కీలకమైన ప్రాధాన్యతగా ఉన్నాయని ప్రధానమంత్రి ప్రధానంగా చెప్పారు. చారిత్రకంగా ఇరు ప్రాంతాలు మధ్య ఉన్న గట్టి సంబంధాలను పునాదిగా చేసుకుంటూ ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయటం, అనుసంధానతను పెంచుకోవటం.. రక్షణ, భద్రతా సహకారం మెరుగుపరుచుకోవటం, అధునాతన సాంకేతికతల విషయంలో సమగ్ర సహకారంపై తన ఆలోచనను ప్రధాని మోదీ పంచుకున్నారు.

ప్రాంతీయ, ప్రపంచ స్థాయి సవాళ్లను ఎదుర్కోవడంలో బలోపేతమైన భారత్, మధ్యాసియా భాగస్వామ్యం ఒక శక్తిగా పనిచేస్తుందని ప్రధాని ప్రధానంగా పేర్కొన్నారు.

పహల్గామ్‌లో 2025 ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడిని మధ్య ఆసియా దేశాల విదేశాంగ మంత్రులు తీవ్రంగా ఖండించారు. సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తోన్న పోరాటానికి మద్దతిస్తున్నట్లు ప్రకటించారు.

భారత్‌లో జరగనున్న రెండో భారత్, మధ్యాసియా శిఖరాగ్ర సమావేశానికి ప్రధానమంత్రి అన్ని మధ్యాసియా దేశాల నాయకులను ఆహ్వానించారు.

# వారం రోజుల్లోనే కోటి మందికి రేషన్ పంపిణీ..

-మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ , జూన్ 7వాహనాల ద్వారా రేషన్ అందించే ప్రక్రియను నిలిపివేసి ఈనెల నుంచి దుకాణాల ద్వారా లబ్దిదారులకు నిత్యావసరాలు అందించే ప్రక్రియను ప్రారంభించింది ఏపీలోని కూటమి ప్రభుత్వం.. కేవలం వారం రోజుల వ్యవధిలోనే కోటి మంది తెల్లకార్డు లబ్దిదారులకు రేషన్ సరుకులను పంపిణీ చేశారు. ఈ వివరాలను రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల, వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు విజయవాడలో మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరుకులు అందించడం గర్వకారణమని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం చేపట్టిన పౌర సరఫరా విధానంలో భాగంగా జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 29,796 చౌక ధరల దుకాణాల ద్వారా 1,46,21,232 మంది రేషన్ కార్డుదారులకు సరుకుల పంపిణీ ప్రారంభమైంది. ఈ ఏడు రోజుల వ్యవధిలో 1,05,27,767 మంది కార్డుదారులకు రేషన్ అందజేశామని మంత్రి తెలిపారు. అంటే 72 శాతం మందికి రేషన్ సరుకులు అందజేశామన్నారు. అదేవిధంగా 98,77,670 మంది కార్డుదారులకు పంచదార పంపిణీ చేశామని, ఇది 67.56 శాతమని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 65 సంవత్సరాల పైబడిన వృద్దులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇప్పటివరకు 11,05,439 మందికి ఈ విధంగా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రేషన్ తీసుకునే కుటుంబాల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తుందన్నారు.

"ఇంటింటికీ సేవ" లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు లబ్ధిదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తమకు అనుకూల సమయాల్లో రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. రేషన్ షాపుల్లో వినియోగదారుల కోసం మరింత సౌకర్యవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని, గతంలో ఉన్న పాత రేషన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. సరఫరా వ్యవస్థలో పొరపాట్లకు తావు లేకుండా, సేవా దృక్పథంతో డీలర్లు పనిచేయాలని సూచించారు. పారదర్శకంగా, బాధ్యతతో, ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## భారత్-కెనడా ప్రజల మధ్య అన్ని రంగాల్లోనూ సుహృద్భావ సంబంధాలు కొనసాగించాలని ఆకాంక్షించిన ఇరువురు నేతలు

న్యూఢిల్లీ, జూన్ 7:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి కెనడా ప్రధాన మంత్రి శ్రీ మార్క్ కార్నే ఫోన్ చేసి మాట్లాడారు.సంభాషణ సందర్భంగా, ఇటీవలి ఎన్నికల్లో విజయం సాధించిన కెనడా ప్రధానమంత్రి శ్రీ మార్క్ కార్నేని శ్రీ నరేంద్ర మోదీ అభినందించారు. ఈ నెలాఖరులో కననాస్కిస్‌లో జరిగే జీ7 శిఖరాగ్ర సదస్సుకు ఆహ్వానించిన ందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

భారత్ – కెనడా దేశాల ప్రజల మధ్య అన్ని రంగాల్లోనూ సుహృద్భావ సంబంధాలు కొనసాగించాలని ఉభయ నేతలు పేర్కొన్నారు. పరస్పర గౌరవం.. ఉమ్మడి ప్రయోజనాల మార్గనిర్దేశనంలో, నూతన శక్తితో కలిసి పనిచేయడం పట్ల వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు.శిఖరాగ్ర సదస్సులో వారితో సమావేశం కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ లియజేశారు."కెనడా ప్రధానమంత్రి నుంచి కాల్ అందుకోవడం ఆనందంగా ఉంది. ఇటీవలి ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా వారికి అభినందనలు. ఈ నెలాఖరున కననాస్కిస్‌లో జరిగే జీ7 శిఖరాగ్ర సదస్సుకు ఆహ్వానించినందుకు వారికి నా ధన్యవాదాలు. ప్రజల మధ్య సుదీర్ఘ సంబంధాలతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలుగా, భారత్–కెనడా పరస్పర గౌరవం.. ఉమ్మడి ప్రయోజనాల మార్గనిర్దేశనంలో, పునరుద్ధరించిన శక్తితో కలిసి పనిచేస్తాయి.

# విపత్తు ప్రమాద పెట్టుబడులను దేశాలు సొంతంగా చూసుకోవాలి... దీనికి అనుబంధంగా అంతర్జాతీయ సహకారం ఉండాలి: డాక్టర్ పీ.కే. మిశ్రా

న్యూఢిల్లీ, జూన్ 7:ప్రధానమంత్రి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పీ.కే. మిశ్రా 2025 జూన్ 04న జెనీవాలో విపత్తు ప్రమాద తగ్గింపు (డీఆర్ఆర్–డిసాస్టర్ రిస్క్ రిడక్షన్) పెట్టుబడులపై జరిగిన మంత్రుల స్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగించారు. కీలకమైన ఈ చర్చను చేపట్టినందుకు యూఎన్‌డీఆర్ఆర్, దాని భాగస్వాములను ఆయన ప్రశంసించారు. జీ20 అధ్యక్షత ద్వారా బ్రెజిల్, దక్షిణాఫ్రికాలు ఈ ప్రపంచ స్థాయి చర్చను కొనసాగించటంలో చేసిన కృషిని ఈ సందర్భంగా భారత్ గుర్తించింది.

డీఆర్ఆర్ కు నిధుల లభ్యత (ఫైనాన్సింగ్) అనేది చిన్న విషయం కాదని.. పెరుగుతోన్న ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల నేపథ్యంలో జాతీయ విపత్తు నిర్వహణ వ్యవస్థల ప్రభావవంతమైన పనితీరుకు, అభివృద్ధి ఫలాలను కాపాడుకునేందుకు కేంద్రమని డాక్టర్ మిశ్రా ప్రధానంగా చెప్పారు. బలమైన, ప్రతిస్పందించే డీఆర్ఆర్ ఫైనాన్సింగ్ వ్యవస్థ.. ధృఢత్వానికి మూలస్తంభమని భారత్ విశ్వసిస్తోందని ఆయన అన్నారు.

డీఆర్ఆర్ ఫైనాన్సింగ్‌లో భారత్ ప్రయాణాన్ని ప్రధానంగా వివరిస్తూ మొదట్లో ఫైనాన్స్ కమిషన్ రూ. 6 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నేడు 15వ ఫైనాన్స్ కమిషన్ కింద మొత్తం వ్యయం రూ. 2.32 ట్రిలియన్లు (సుమారు 28 బిలియన్ల డాలర్లు) దాటిందని తెలియజేశారు.

2005 విపత్తు నిర్వహణ చట్టం ప్రకారం జాతీయ స్థాయి నుంచి రాష్ట్ర, జిల్లా స్థాయిలకు ముందుగా నిర్ణయించిన, నియమ ఆధారిత కేటాయింపుల ప్రాముఖ్యతను డాక్టర్ మిశ్రా ప్రధానంగా చెప్పారు.

ఈ మార్పు ద్వారా విపత్తు ఫైనాన్సింగ్ చర్యకు ప్రతిచర్యగా కాకుండా నిర్మాణాత్మకంగా, ఊహించదగినదిగా మారిందని ఆయన అన్నారు.

నాలుగు కీలక అంశాలపై తయారైన భారత డీఆర్ఆర్ ఫైనాన్సింగ్ విధానాన్ని వివరించారు. ఇందులో మొదటిది –సంసిద్ధత, తగ్గింపు, ఉపశమనం, పునరుద్ధరణ కోసం ప్రత్యేకమైన ఆర్థిక సహాయ వ్యవస్థ, రెండోది – ప్రభావిత ప్రజలు, ఎక్కువ ప్రభావితమయ్యే వర్గాల అవసరాలకు ప్రాధాన్యత, మూడో అంశం– అన్ని ప్రభుత్వ స్థాయుల్లో అంటే కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థల స్థాయిలో ఆర్థిక వనరులను అందుబాటులో ఉంచటం, నాలుగో అంశం– జవాబుదారీతనం, పారదర్శకత, అన్ని ఖర్చుల విషయంలో మదింపునకు వీలున్న ఫలితాలు.

విపత్తు ప్రమాద పెట్టుబడులను దేశాలు సొంతగా నిర్వహించుకోవాలని, అంతర్జాతీయ సహకారం దీనికి అనుబంధంగా ఉండాలని మిశ్రా ప్రధానంగా పేర్కొన్నారు. ప్రతి దేశం దాని వ్యవస్థను దాని పరిపాలను పద్ధతులకు, ఆర్థిక పరిస్థితి, రిస్క్ తీసుకునే శక్తికి అనుగుణంగా ఖచ్చితంగా మార్చుకోవాలి. అదే సమయంలో ప్రపంచ ప్రమాణాలు, మార్గదర్శకత్వం తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి.

పబ్లిక్ ఫైనాన్స్ ఆవల ఉన్న ఆర్థిక సాధనాల అవసరాన్ని గుర్తిస్తూ రిస్క్ పూలింగ్, భీమా, సరికొత్త ఆర్థిక సాధనాలు వంటి విధానాలను స్థానికంగా ఉన్న స్తోమత, ఆర్థిక స్థిరత్వానికి అనుగుణంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

ప్రపంచ స్థాయిలో ఉన్న ఒక కీలకమైన అంతరాన్ని గుర్తించిన ఆయన.. డీఆర్ఆర్ ఫైనాన్సింగ్ వ్యవస్థల ఏర్పాటు, వాటిని బలోపేతం చేసే విషయంలో మద్దతిచ్చేందుకు ప్రత్యేకించిన అంతర్జాతీయ ఆర్థిక యంత్రాంగం లేదని తెలిపారు. సాంకేతిక సహాయం, విజ్ఞాన బదిలీతో కూడిన ఉత్ప్రేరక నిధులకు సంబంధించి ప్రపంచ స్థాయి వేదికను ఐక్యరాజ్యసమితి, బహుళ పక్ష ఆర్థిక సంస్థల మద్దతుతో ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.

మంత్రుల స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ప్రకటనలు మాత్రమే పరిమితం కాకుండా నిర్దిష్టమైన, కాలపరిమితి గల ఫలితాల వైపు ముందుకు సాగాలని భారత్ కోరింది. అంతర్జాతీయంగా మద్దతుతో నడిచే జాతీయ స్థాయి డీఆర్ఆర్ ఫైనాన్సింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేసే విషయంలో నాయకత్వం, సహకారానికి భారతదేశ నిబద్ధతను డాక్టర్ మిశ్రా పునరుద్ఘాటించారు.

# ప్రజలకు అందుబాటులో ఉండండి.. లేకుంటే వన్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతారు -చంద్రబాబు

అమరావతి, జూన్ 7: కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు. తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో రెండు వేలమందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని చంద్రబాబు తెలిపారు. ఆ తర్వాత కూడా ఏపీవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో



–టిడిపి ఎమ్మెల్యేలకు చంద్రబాబు క్లాస్
–ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాల్సింది మీరే
–పని తీరు మెరుగు పరుచుకుంటే మరిన్ని అవకాశాలు

ఉన్న పరిస్థితులు కూడా ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. 2024 జూన్‌కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని.. కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడించారు సీఎం .

### ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నాం..

ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. మనం రాష్ట్ర సంక్షేమం కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కొంతమంది భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో గతంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేదని.. ఇప్పుడు కంట్రోల్ చేస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలు, గంజాయి, రౌడీయిజాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తామని.. ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహానాడు ఈసారి బాగా జరిగిందని చెప్పారు. వచ్చే నెల నాటికి అన్ని కమిటీలు, రాష్ట్ర కమిటీలను నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. యోగా డేను జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తలు యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు.

### ఏఐలో ఏపిని నెంబర్ వన్ చేస్తాం ..

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో దేశానికి మార్గదర్శకంగా నిలపాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. ఈ దిశగా, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చొరవతో, ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ సంస్థ ఎన్విడియాతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివృద్ధికి పటిష్టమైన పునాది వేస్తున్నామని. విద్య, నైపుణ్యాభివృద్ధి నుంచి పరిశోధన, ఆవిష్కరణల వరకు ప్రతి అంశంలోనూ ఈ భాగస్వామ్యం కీలకం కానుందని స్పష్టం చేశారు.

# ఈరన్నస్వామి దేవాలయానికి భూమి విరాళం



అమరావతి, జూన్ 7: శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో భక్తులు చెల్లించే ప్రతి రూపాయి భక్తుల సౌకర్యాల కోసమే ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ మేడిపల్లి విజయరాజు తెలిపారు. ఉరుకుందలోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కర్ణాటకలోని బళ్లారి పట్టణానికి చెందిన భక్తుడు బి.తిప్పయ్య ఉరుకుందలోని ఒక ఎకరా 11 సెంట్ల భూమిని దేవాలయం పేరిట రిజిస్ట్రేషన్ చేసి విరాళంగా అందజేశారన్నారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి దేవస్థాన యాజమాన్యం అనేక అభివృద్ధి. నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

పుణ్యక్షేత్రం పరిసరాల్లో తాగునీటి సౌకర్యార్థం రూ.40 లక్షలతో రెండు వాటర్ సంపుల నిర్మాణ పనులు ఆర్డబ్ల్యుఎస్ అధికారుల సౌజన్యంతో వేగంగా సాగుతున్నాయని చెప్పారు. క్షేత్రంలో నిత్యాన్నదానం చేపడుతున్నట్లు తెలిపారు. రోజురోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో విశాలమైన అన్నదాన సత్రం నిర్మాణానికి రూ.2.30 కోట్లతో (జి ప్లస్ టు) నిర్మాణ పనులు చేపడతామన్నారు. భక్తులకు ఎండ, వర్షంలో ఇబ్బంది పడకుండా దేవస్థానం లోపల నవగ్రహ మండపం వద్ద భక్తులు, దేవస్థానం భాగస్వామ్యంతో కలర్ కోటెడ్ షీట్స్5 షెడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో భక్తుల కాలికి మట్టి అంటకుండా తూర్పు రాజగోపురం ముందు సిసి ఫ్లోరింగ్, సిసి పేవర్లతో ఫ్లోరింగ్ ఏర్పాట్లు సాగుతున్నాయని చెప్పారు.

ఇప్పటికే ఉన్న 48 టాయిలెట్లకు తోడు అదనంగా కల్యాణకట్ట వద్ద 24 టాయిలెట్లు కేవలం మహిళల కోసం నిర్మిస్తున్నట్లు తెలిపారు. మూగజీవులకు భక్తుల దాతృత్వంతో గోశాల విస్తరణ పనులు ఇద్దరు దాతల సహకారంతో రూ.13 లక్షలతో పనులు చేపడుతున్నామన్నారు. పుణ్యక్షేత్రానికి 70.24 ఎకరాల భూమి ఉందని, ప్రస్తుతం దేవాలయానికి 24.31 ఎకరాల భూ మాత్రం ఆధీనంలో ఉందని తెలిపారు. అన్యాక్రాంతమైన భూమికోసం రెవెన్యూ అధికారులను సంప్రదించినట్లు తెలిపారు. ఆ భూమి కూడా రెవెన్యూ అధికారుల ద్వా స్వాధీనం చేసుకొని అభివృద్ధి కార్యక్రమా చేపడతా మన్నారు.పర్యవేక్షకులు వెంకటేష్, ప్రధా అర్చకులు ఈరప్ప స్వామి, ఉప ప్రధాన అర్చకులు మహదే స్వామి, సీనియర్ అసిస్టెంట్ కుమార్ పాల్గొన్నారు.

# తీవ్ర వేడి ప్రమాదాలను పరిష్కరించడానికి సరిహద్దుల మధ్య సహకారం కోసం డాక్టర్ పి. కె. మిశ్రా పిలుపు

న్యూఢిల్లీ, జూన్ 7:ప్రధానమంత్రి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. కె. మిశ్రా, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి పిలుపును ప్రతిధ్వనిస్తూ, తీవ్ర వేడిని ప్రపంచ సంక్షోభంగా పరిష్కరించాల్సిన అత్యవసర అవసరాన్ని నొక్కి చెప్పారు. నిన్న (06 జూన్ 2025) జెనీవాలో జరిగిన తీవ్ర వేడి ప్రమాద పాలనపై ప్రత్యేక సమావేశంలో కీలకోపన్యాసం చేస్తూ, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రజారోగ్యం, ఆర్థిక స్థిరత్వం మరియు పర్యావరణ స్థితిస్థాపకతకు వ్యవస్థాగత ప్రమాదాన్ని కలిగిస్తున్నాయని ఆయన నొక్కి చెప్పారు మరియు భాగస్వామ్య అభ్యాసం, మార్గదర్శకత్వం మరియు సహకారం కోసం ఒక వేదికగా తీవ్ర వేడి ప్రమాద పాలన కోసం సాధారణ చట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి చొరవను భారతదేశం స్వాగతిస్తోంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారతదేశం తీవ్రమైన వేడి ప్రమాద నిర్వహణకు చురుకైన మరియు ముందుచూపుతో కూడిన విధానాన్ని తీసుకుందని డాక్టర్ మిశ్రా నొక్కిచెప్పారు. భారతదేశం విపత్తు ప్రతిస్పందనకు మించి సమగ్ర సంసిద్ధత మరియు ఉపశమన వ్యూహాల వైపు అడుగులు వేసిందని ఆయన ఎత్తి చూపారు. 2016 నుండి, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ వేడి తరంగాల నిర్వహణపై సమగ్ర జాతీయ మార్గదర్శకాలను అభివృద్ధి చేసింది, ఇది 2019లో సవరించబడింది, ఇది వికేంద్రీకృత వేడి కార్యాచరణ ప్రణాళికలు కు పునాది వేసింది. ముందస్తు హెచ్చరికలు, ఇంటర్–ఏజెన్సీ సమన్వయం మరియు కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రాణాలను ఎలా కాపాడతాయో ప్రదర్శించిన మార్గదర్శక అహ్మదాబాద్ వేడి కార్యాచరణ ప్రణాళికను ఆయన గుర్తించారు.

"23 వేడి పీడిత రాష్ట్రాల్లోని 250 కి పైగా నగరాలు మరియు జిల్లాలు యొక్క సలహా, సాంకేతిక మరియు సంస్థాగత యంత్రాంగాల మద్దతుతో పనిచేసే వేడి కార్యాచరణ ప్రణాళికలను కలిగి ఉన్నాయి" అని ప్రిన్సిపల్ కార్యదర్శి నొక్కిచెప్పారు, బలోపేతం చేసిన నిఘా, ఆసుపత్రి సంసిద్ధత మరియు అవగాహన ప్రచారాలు వేడి తరంగాల సంబంధిత మరణాలను గణనీయంగా తగ్గించాయని నొక్కి చెప్పారు.

భారతదేశం యొక్క విధానం మొత్తం ప్రభుత్వం మరియు మొత్తం సమాజాన్ని కలుపుకుని, ఆరోగ్యం, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, కార్మిక, విద్యుత్, నీరు, విద్య మరియు మౌలిక సదుపాయాల మంత్రిత్వ శాఖలను కలుపుకుని పనిచేస్తుందని డాక్టర్ మిశ్రా హైలైట్ చేశారు. వేడి కార్యాచరణ ప్రణాళికలను మెరుగుపరచడంలో స్థానిక ప్రభుత్వాలకు మద్దతు ఇవ్వడంలో ప్రజారోగ్య సంస్థలు, పరిశోధనా బృందాలు, పౌర సమాజ సంస్థలు మరియు విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన గుర్తించారు.

"తీవ్రమైన వేడి సమాజాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది మరియు భారతదేశం సాంప్రదాయ జ్ఞానం మరియు స్థానిక అనుభవాలను దాని ప్రతిస్పందనలో చురుకుగా చేర్చింది" అని డాక్టర్ మిశ్రా నొక్కి చెప్పారు. పాఠశాలలు ప్రవర్తనా మార్పుకు ఉత్ప్రేరకాలుగా మారాయని, వాతావరణ స్థితిస్థాపకత గురించి పిల్లలకు అవగాహన కల్పిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. వేగవంతమైన మరియు ప్రభావవంతమైన అత్యవసర ప్రతిస్పందనలను నిర్ధారించడానికి ఆసుపత్రులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని కూడా ఆయన నొక్కి చెప్పారు.కూల్ రూఫ్ టెక్నాలజీలు, నిష్క్రియాత్మక శీతలీకరణ కేంద్రాలు, పట్టణ పచ్చదనం మరియు సాంప్రదాయ జల వనరుల పునరుద్ధరణతో సహా దీర్ఘకాలిక వేడి తరంగాల తగ్గింపుకు సంసిద్ధత–మాత్రమే విధానం నుండి భారతదేశం పరివర్తనను వివరిస్తూ, భారతదేశం అర్బన్ హీట్ ఐలాండ్ అంచనాలను నగర ప్రణాళికలో అనుసంధానిస్తోందని శ్రీ మిశ్రా ధృవీకరించారు.

## 19న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన

అమరావతి, జూన్ 7: ఈ నెల 19న రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన జరుగుతుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎంపీ పురందేశ్వరి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

అఖండ గోదావరి ప్రాజెక్టుతో రాజమహేంద్రవరానికి, గోదావరి పర్యాటక ప్రాంతాలకు కొత్త సొబగులు రానున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని పర్యాటక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తయితే హేవలాక్ వంతెన, కడియం నర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయం సరికొత్తగా దర్శనమిస్తాయన్నారు.

చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని తెలిపేలా ఈ ప్రాజెక్టుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్శకులకు మెరుగైన వసతుల కల్పన ఇందులో భాగమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మంజూరైన ప్రతిష్ఠాత్మక అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ పథకం ద్వారా మంజూరైన రూ.97 కోట్లతో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలు తదితర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు జరగనున్నాయని మంత్రి వెల్లడించారు. పవిత్ర గోదావరి పుష్కరాలలోపే ఈ ప్రాజెక్టు పనులు పూర్తవుతాయని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు.

# డార్క్ ప్యాటర్న్ నివారణ మరియు నియంత్రణ కోసం మార్గదర్శకాలను పాటించాలని ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు సూచన

న్యూఢిల్లీ, జూన్ 7:సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (అఅఖం) అన్ని ఈ–కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు డార్క్ ప్యాటర్న్స్ స్వభావం గల మోసపూరిత మరియు అన్యాయమైన వాణిజ్య పద్ధతుల్లో వారి ప్లాట్‌ఫారమ్‌లు పాల్గొనకుండా చూసుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సలహా జారీ చేసింది.

అడ్వైజరీ జారీ చేసిన 3 నెలల్లోపు డార్క్ ప్యాటర్న్‌లను గుర్తించడానికి మరియు వారి ప్లాట్‌ఫారమ్‌లు అలాంటి డార్క్ ప్యాటర్న్‌ల నుండి విముక్తి పొందాయని నిర్ధారించుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్ని ఈ–కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు సూచించబడింది. స్వీయ–ఆడిట్ నివేదికల ఆధారంగా ఈ–కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు తమ ప్లాట్‌ఫారమ్ ఎటువంటి డార్క్ ప్యాటర్న్‌లలో పాల్గొనడం లేదని స్వీయ–ప్రకటనలు ఇవ్వాలని కూడా ప్రోత్సహించాయి. ప్లాట్‌ఫారమ్‌ల స్వీయ–ప్రకటనలు వినియోగదారులు మరియు ఇ– కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల మధ్య నమ్మకాన్ని పెంపొందించడంతో పాటు న్యాయమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను ప్రారంభిసాయి.డార్క్ ప్యాటర్న్స్ నివారణ మరియు నియంత్రణ మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు తేలిన కొన్ని సందర్భాల్లో ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు నోటీసులు జారీ చేసింది. అందువల్ల, వినియోగదారులను తప్పుదారి పట్టించే లేదా వారి నిర్ణయం తీసుకోవడంలో తారుమారు చేసే మోసపూరిత డిజైన్ ఇంటర్‌ఫేస్‌లను ఉపయోగించకుండా ఉండాలని అన్ని ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు సూచిం చబడింది. డార్క్ ప్యాటర్న్స్ నివారణ మరియు నియంత్రణ కోసం జారీ చేయబడిన మార్గదర్శకాల ఉల్లంఘనపై అథారిటీ నిశితంగా గమనిస్తోంది.

# బ్రెసిలియాలోని 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరంగా గౌరవ స్పీకర్ లోక్ సభ చేసిన ప్రకటన ముగింపు

న్యూఢిల్లీ, జూన్ 7:బ్రిక్స్ సమ్మిట్‌ను నిర్వహించినందుకు పార్లమెంటు, ప్రభుత్వం మరియు ఈ దేశ ప్రజలకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా, అనేక ముఖ్యమైన అంశాలు చర్చించబడ్డాయి. అర్థవంతమైన సంభాషణ, అభిప్రాయాల మార్పిడి మరియు బ్రిక్స్ దేశాల మధ్య పార్లమెంటరీ సహకారాన్ని బలోపేతం చేయడానికి, ఏఐ టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి మరియు ఆర్థిక విషయాలపై సమిష్టిగా పనిచేయడానికి ఉమ్మడి నిబద్ధత ఉంది. తుది ప్రకటనను ఆమోదించడంతో శిఖరాగ్ర సమావేశం ముగిసింది.

ఈ తుది ప్రకటనలో, బ్రిక్స్ దేశాలు ఉగ్రవాదంపై సమిష్టిగా పోరాడాలని అంగీకరించాయి. ఏప్రిల్ 22న భారతదేశంలోని కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద సంఘటనను వారు ఖండించారు మరియు ఉమ్మడి ప్రయత్నాల ద్వారా ఉగ్రవాదంపై సున్నా–సహనం విధానాన్ని అవలంబించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. గౌరవనీయులైన భారత ప్రధానమంత్రి ప్రపంచంలోని అన్ని దేశాలకు ఉగ్రవాదం పట్ల సున్నా–సహనం విధానాన్ని అవలంబించాలని పిలుపునిచ్చారు.

భవిష్యత్తులో మనం కృత్రిమ మేధస్సును ఏ దిశలో మరియు ఎలా ఉపయోగించాలో చర్చించారు. ఏఐని తప్పనిసరిగా ఉపయోగించాలని అంగీకరించారు మరియు ఇది నిజంగా చాలా అవసరం. కానీ దాని ఉపయోగంలో పారదర్శకత మరియు జవాబుదారీతనం కూడా ఉండాలి. అదనంగా, చర్చలు ఆర్థిక చేరికపై మరియు బ్రిక్స్ దేశాలు తమలో తాము వాణిజ్యాన్ని ఎలా పెంచుకోవచ్చు మరియు ఆర్థిక సహకారాన్ని ఎలా మెరుగుపరచుకోవచ్చు అనే దానిపై దృష్టి సారించాయి. భారతదేశం ఎల్లప్పుడూ చట్ట పాలన, ప్రపంచ సహకారం మరియు ప్రపంచ వేదికపై సంభాషణ అవసరాన్ని సమర్థించింది.భారతదేశం తదుపరి బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇస్తుంది. ఇతర బ్రిక్స్ దేశాల సహకారంతో, మేము ఆర్థిక, సామాజిక, వాణిజ్యం, ఏఐ మరియు ఇతర ముఖ్యమైన అంశాలపై చర్చల్లో పాల్గొంటాము. భారతదేశంలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి ఎజెండా నిర్ణయించబడుతుంది మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా మరియు ఉత్పాదకంగా నిర్వహించేలా భారతదేశం నిర్ధారిస్తుంది

అన్ని బ్రిక్స్ దేశాలకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను మరియు ఉమ్మడి ప్రయత్నాలు, పార్లమెంటరీ మార్పిడులు, ఆలోచనల భాగస్వామ్యం, ఉత్తమ పద్ధతులు మరియు అనుభవాల ద్వారా, మనం మన పౌరులతో మమేకం కాగలమని మరియు వారి జీవితాల్లో అర్థవంతమైన మార్పులు తీసుకురాగలమని విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాను.



# అంతర్జాతీయ మహాసముద్రాల సమావేశంలో ఉన్నత స్థాయి భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించడానికి ఫ్రాన్స్‌కు బయలుదేరిన డాక్టర్ జితేంద్ర సింగ్




న్యూఢిల్లీ, జూన్ 7:కేంద్ర భూ శాస్త్రాల మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు ఫ్రాన్స్‌కు బయలుదేరి అంతర్జాతీయ మహాసముద్రాల సమావేశంలో ఉన్నత స్థాయి భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు.

ఫ్రెంచ్‌లోని సుందరమైన తీరప్రాంత నగరం నైస్‌లో జరగనున్న "యునైటెడ్ నేషన్స్ ఓషన్ కాన్ఫరెన్స్" జూన్ 8 నుండి 13 వరకు జరగనుంది.

సుస్థిర సముద్ర పాలన మరియు ప్రపంచ మహాసముద్రాల ఆరోగ్యం కోసం కాంక్రీట్ చర్యలను చర్చించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న నాయకులు, శాస్త్రవేత్తలు, విధాన నిర్ణేతలు మరియు పౌర సమాజ నటులను ఉన్నత స్థాయి అంతర్జాతీయ సమావేశం ఒకచోట చేర్చుతుంది.

భూ శాస్త్ర మంత్రి ఫ్రాన్స్ పర్యటన భారత ప్రభుత్వం తీసుకున్న ఒక ముఖ్యమైన అడుగు, ఎందుకంటే ఇది సముద్ర స్థిరత్వం మరియు సముద్ర సహకారంపై భారతదేశం యొక్క ప్రపంచ నిశ్చితార్థానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

రాబోయే నాలుగు రోజులలో, ఆయన కీలక భాగస్వామి దేశాల మంత్రులతో ద్వైపాక్షిక సమావేశాలలో పాల్గొంటారు, జబోఅ ప్లీనరీలో భారతదేశ జాతీయ ప్రకటనను అందిస్తారు మరియు సముద్ర చర్యపై కీలకమైన విధాన సంభాషణలలో పాల్గొంటారు.

జూన్ 8న మొనాకో హార్బర్‌లో నార్వేజియన్ పరిశోధన నౌక ఆ/ఆ స్టాట్స్‌రాడ్ లెహ్మ్‌కుహ్ల్‌లో సముద్ర ప్రాదేశిక ప్రణాళికపై భారతదేశం-నార్వే వైపు కార్యక్రమం ఆయన షెడ్యూల్‌లోని ముఖ్యాంశాలలో ఒకటి. నార్వే అంతర్జాతీయ అభివృద్ధి మంత్రి ఊ.ఇ. అస్మండ్ గ్రోవర్ ఆక్రస్ట్‌తో కలిసి నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం స్థిరమైన సముద్ర పాలనపై భారతదేశం-నార్వే సహకారం యొక్క ఫలితాలను ప్రదర్శిస్తుంది. నార్వేకు చెందిన ఆయన రాయల్ హైనెస్ క్రౌన్ ప్రిన్స్ హాకోన్ ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరవుతారని భావిస్తున్నారు.

ఈ సమావేశం యొక్క అధికారిక సమావేశాలతో పాటు, డాక్టర్ జితేంద్ర సింగ్ ఫ్రాన్స్, జర్మనీ, వియత్నాం, ఇండోనేషియా మరియు చిలీ తదితర దేశాల ప్రతినిధులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాలు సముద్ర కాలుష్యం నుండి సముద్ర శాస్త్రం మరియు నీలి ఆర్థిక వ్యవస్థ చొరవలకు ఆర్థిక సహాయం వంటి అంశాలపై కీలకమైన ప్రపంచ భాగస్వాములతో భారతదేశం యొక్క సహకారాన్ని బలోపేతం చేస్తాయని భావిస్తున్నారు.

# మహారాష్ట్ర తరహాలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రిగ్గింగ్

## -కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణ

న్యూఢిల్లీ జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అదే తరహాలో ఈ ఏడాది బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో రాహుల్ ఇవాళ ఓ పోస్టు పెట్టారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో పోస్టు చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందని రాహుల్ వెల్లడించారు. అయిదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని తన కథనంలో రాహుల్ తెలిపారు. తొలి దశలో ఎన్నికల సంఘంలో రిగ్గింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఎలక్టోరల్ రోల్‌కు నకిలీ ఓటర్లను జోడిస్తారన్నారు. ఆ తర్వాత బోగస్ ఓట్ల ఆధారంగా బీజేపీ గెలుస్తుందన్నారు. ఆధారాలను దాచిపెడుతారని చెప్పారు. రిగ్గింగ్‌ను మ్యాచ్ ఫిక్సింగ్‌తో పోల్చారు. చీటింగ్ చేసిన పార్టీ గెలుస్తుందని, కానీ దాని వల్ల వ్యవస్థలన్నీ నష్టపోతాయన్నారు. ప్రజల్లో విశ్వాసం నాశనం అవుతుందన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ .. త్వరలో బీహార్ ఎన్నికల్లో జరుగబోతోందన్నారు. మ్యాచ్ ఫిక్స్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్య దేశానికైనా విషం లాంటిదన్నారు. 288 స్థానాలు ఉన్న మహారాష్ట్ర అసెంబ్లీలో.. బీజేపీ 132, శివసేన షిండే 57, ఎన్సీపీ 41, కాంగ్రెస్ 16, శివసేన ఉద్దవ్ 20, ఎన్సీపీ శరద్ పవార్ ఫ్యాక్షన్‌కు 10 సీట్లు దక్కాయి. అత్యధిక సీట్లు బీజేపీకి దక్కాయి. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఎన్నికల సంఘాన్ని అవమానిస్తున్నట్లుగా ఉన్నాయని బీజేపీ ఆరోపించింది.

# హిమాయత్‌నగర్ టీటీడీ ఆలయంలో ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు



హైదరాబాద్, జూన్ 7: కలియుగ దైవం వేంకటేశ్వరుడి 20వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి.

హిమాయత్‌నగర్‌లోని లిబర్టీ వద్ద గల తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి అమ్మవార్లకు పల్లకి ఉత్సవంతో పాటు మహాపూర్ణాహుతి, చక్రస్నానం వైభవంగా జరిగింది.

పుష్కరిణిలో స్నానం చేయించి మంత్రోచ్ఛరణలు, భజనతో పాటు ధ్వజావరోహణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాల ముగింపు జరిగింది. సకల దోషాలను తొలగించడానికి పరిపూర్ణుడైన పరమాత్ముడిని ప్రార్థించి భక్తులందరిపై ఆశీస్సులు ఇవ్వాలని ఈ సందర్భంగా భక్తులు కోరుకున్నారు. ఈ నెల 3వ తేదీన ప్రారంభమైన ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# సింధూ జలాల ఒప్పందం పునరుద్ధరించండి..

## -భారత్‌ను అభ్యర్థిస్తూ నాలుగు లేఖలు రాసిన పాకిస్థాన్

న్యూఢిల్లీ జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందంపై పునరాలోచన చేయాలని పాకిస్థాన్ కోరుతోంది. ఇప్పటికే ఇండియాకు నాలుగు లేఖలు కూడా రాసినట్లు తెలుస్తోంది.

సింధూ నదికి చెందిన నీళ్లు ఇండియా అడ్డుకున్న నేపథ్యంలో.. పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం మొదలైనట్లు కొన్ని వర్గాల ద్వారా తెలుస్తోంది. ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేస్తూ సింధూర్ ఆపరేషన్ చేపట్టిన తర్వాత కూడా ఇండస్ వాటర్ ట్రీటీపై పాకిస్థాన్ లేఖ రాసినట్లు చెబుతున్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం ఒకే విధానంగా ఉండడం కుదరదని ఇండియా తేల్చింది. రక్తం, నీళ్లు కూడా ఒకే చోట ప్రవహించదన్నారు. సిందూ జలాల ఒప్పందాన్ని పరస్పర విశ్వాసం, స్నేహం ఆధారంగా రూపొందించారు. కానీ సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడుతున్న పాకిస్థాన్ చర్యలను భారత్ ఖండిస్తోంది. పాకిస్థాన్ నీటి వనరుల శాఖ కార్యదర్శి సయ్యిద్ అలీ ముర్తాజా ఆ లేఖలను .. కేంద్ర జలశక్తి మంత్రిత్వ కార్యాలయానికి పంపినట్లు స్పష్టం అవుతున్నది. ఆ లేఖను మళ్లీ విదేశాంగ కార్యాలయానికి పంపారు. నీటి సంక్షోభాన్ని పరిష్కరించకుంటే ఆకలితో చస్తామని, సింధూ పరివాహక ప్రాంతం తమకు జీవాధారం అని, మూడో వంతు నీళ్లు తమకు దేశం బయటి నుంచి వస్తోందని, సిందూ బేసిన్‌పై 10లో 9 మంది ఆధారపడుతారని, 90 శాతం పంటలు ఆ జలాలపైనే ఆధారపడుతాయని, పవర్ ప్రాజెక్టులు, డ్యామ్‌లు అన్నీ సింధూ నదిపైనే కట్టారని, మాపై వాటర్ బాంబు పడినట్లు ఉందని, దాన్ని త్వరగా డిఫ్యూజ్ చేయాలని ఇటీవల పాకిస్థాన్ సేనేటర్ సయ్యిద్ అలీ జాఫర్ తెలిపారు. సింధూ, జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లజ్ నదులకు చెందిన నీటిని వాడుకునేందుకు 1960లో ఇండస్ వాటర్ ట్రీటీని ఏర్పర్చుకున్నారు.

# పాఠకులకు అర్థమయ్యేలా రచనలు చేయడం హర్షనీయం : డాక్టర్ పురుషోత్తమాచార్యులు



నల్గొండ, జూన్ 7: పాఠకులకు అర్థమయ్యేలా రచనలు చేయడం హర్షనీయమని జాతీయ ఉత్తమ సినీ విమర్శకులు డాక్టర్ ఎం.పురుషోత్తమాచార్య అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలోని సమావేశ మందిరంలో డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య రచించిన నెరుసు, మెర విమర్శ గ్రంథాల ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడారు. సాహిత్యంలో విమర్శ అనే ప్రక్రియ అత్యంత కీలకమైనదని, సాహిత్యం పురోగమించడానికి విమర్శ ఉపకరిస్తుందని తెలిపారు. అనంతరం పురుషోత్తమాచార్య మాట్లాడుతూ.. రచన సారాన్ని పాఠకులకు అందించడంలో విమర్శ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. మెర పుస్తక ఆవిష్కరణ మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ..నిత్య అధ్యయనశీలియైన కృష్ణ కౌండిన్య పరిశోధనాత్మక దృష్టితో వ్యాసాలు రచించారన్నారు.

సమాజాన్ని చైతన్యపరిచే రచనలు చేయవలసిన బాధ్యత సాహిత్యకారులపై ఉందని ప్రముఖ కవి విమర్శకులు డా. పగడాల నాగేందర్ అన్నారు. ఆయా కవులు రాసిన పలు పుస్తకాలను సద్విమర్శ గావించి తనదైన శైలిలో ఆవిష్కరించిన విధానం బాగుందని మునాసు వెంకట్ కొనియాడారు. ప్రాచుర్యం పొందిన వారితో పాటు, వెలుగులోకి వస్తున్న రచయితల్ని, వాళ్ల రచనల్ని పొదువుకున్న ఈ వ్యాస సంపుటాలు రాబోయే కాలంలో సాహిత్య పరిశోధకులకు ఉపయుక్త గ్రంథాలుగా నిలుస్తాయని ఎన్వీ రఘువీర్ ప్రతాప్ అభిప్రాయపడ్డారు. నెరుసు వ్యాసాలను శీలం భద్రయ్య, మెర వ్యాసాలను డాక్టర్ సాగర్ల సత్తయ్య సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మాదగాని శంకరయ్య, బైరెడ్డి కృష్ణారెడ్డి, కత్తుల శంకర్, డాక్టర్ కనకటి రామకృష్ణ, ధనోజ, డా.రావిరాల అంజయ్య, బి.శ్రవణ్, పేరుమల్ల ఆనంద్, రమేశ్, బండారు శంకర్, సిలివేరు లింగమూర్తి పాల్గొన్నారు.

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎలాన్ మస్క్

## -కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు యోచన ..

న్యూ డిల్లీ జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పేస్ ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య వివాదం రోజురోజుకూ ముదురుతున్నది. నిన్నమొన్నటి వరకు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ఈ ఇద్దరూ ఇప్పుడు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు. ఇటీవలే డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్.. బహిరంగంగానే ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ప్రస్తుతం వీరి మధ్య విభేదాలు కొత్త చర్చకు దారి తీశాయి.ట్రంప్‌తో విభేదాల వేళ ఎలాన్ మస్క్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి మస్క్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. మధ్య వయస్కుల్లో 80 శాతం అమెరికన్లకు ప్రాతినిధ్యం వహించేలా కొత్త పార్టీ స్థాపించడానికి ఇది తగిన సమయమేనా..? అంటూ తనకున్న 20 కోట్ల మందికి పైగా ఫాలోవర్లను ప్రశ్నించారు. దీని కోసం పోల్ పెట్టారు. ఆసక్తికరంగా 80శాతం మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు.

# విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్‌ఐపై దాడి కాంగ్రెస్ నేతల దాడి



ఖమ్మం జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఖమ్మం జిల్లా కల్లూరులో కాంగ్రెస్ నేతలు రెచ్చిపోయారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్‌ఐపై దాడి చేశారు. ఆమె ఛాతీపై చేయి వేసి పక్కకు తోసేశారు. శుక్రవారం రాత్రి తల్లాడకు చెందిన కాంగ్రెస్ నేత రాయల రాము కల్లూరు ఎన్ఎస్పీలోని ఓ హోటల్‌కు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న రాము.. పరోటా విషయంలో హోటల్ సిబ్బందితో వాగ్వాదం పెట్టుకున్నాడు. గొడవ ముదరడంతో రాము తన అనుచరులకు సమాచారం ఇచ్చాడు. తల్లాడ నుంచి కల్లూరుకు భారీగా చేరుకుని హల్‌చల్ చేశారు. దీంతో హోటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న కల్లూరు ఎస్ఐ హరిత.. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. కానీ వారు వినకపోవడంతోపాటు మరింత రెచ్చిపోయారు. కాంగ్రెస్ నేత రాయల రాము సహా అతని అనుచరులు పోలీసులను దూషిస్తూ మహిళా ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. పరుష పదజాలంతో ఆమెను దూషించారు. దీంతో ఎస్ఐ హరిత.. రాముపై చేయి చేసుకున్నారు. నన్నే కొడతావా అంటూ మహిళ అనికూడా చూడకుండా ఆమె ఛాతీపై చేసివేసి తోసేశాడు. అప్రమత్తమైన పోలీసులు రాముతోపాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. మొత్తం ఆరుగురిపై కేసు నమోదుచేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. అధికారం మదంతో రెచ్చిపోయిన కాంగ్రెస్ నాయకులు మహిళా ఎస్ఐపై దాడిచేయడం పట్ల నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణలో తమ తొలి ప్రీమియం కిడ్స్ ఎత్నిక్ వేర్ బ్రాండ్ స్టోర్ ప్రారంభం



హైదరాబాద్, జూన్ 7, (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); పిల్లల కోసం రాజసంగా, సంప్రదాయంతో కూడిన డిజైన్‌లను అందించే పి డ ఎస్ కో బ్రాండ్, తమ తొలి తెలంగాణ స్టోర్‌ను హైదరాబాద్,బంజారాహిల్స్‌లోని జివికె మాల్‌లో ప్రారంభించింది.పూజా బిహాని కనోరియా (ఎండీఐ గురుగావ్ నుండి మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్) మరియు సలోని గుప్తా బిహాని (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ నిఫ్ట్ అలుమ్నా) కలిసి ప్రారంభించిన ఈ బ్రాండ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. సలోని గుప్తా హైదరాబాదీ కానీ పెళ్లి తర్వాత కోల్కతాకు మకాం మార్చుకుందిపి డ ఎస్ కో బ్రాండ్‌ను అంబానీలు, పిరమళ్ళ, అదానీలు, జీవీకే కుటుంబాలు, బాలీవుడ్ ప్రముఖులు షాహిద్ కపూర్, అనుష్క శర్మ, క్రికెట్ స్టార్స్ జస్ప్రీత్ బుమ్రా, గౌతమ్ గంభీర్, ఉమేష్ యాదవ్ వంటి సెలబ్రిటీ పిల్లలు ధరించారు. ఇంగ్లాండ్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ కుటుంబం కూడా ఈ బ్రాండ్‌ను మెచ్చుకుంది. ఈ స్టోర్‌ను రాపిడ్ కార్ప్ అనే మాస్టర్ ఫ్రాంచైజీ ద్వారా తెరిచారు హైదరాబాద్‌లో ఈ ఫ్రాంచైజీని తల్లి ? కుమార్తె జోడీ అయిన శ్రీమతి లతా అగర్వాల్ మరియు శ్రీమతి అక్షిత నహర్ నడుపుతున్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రాన్యూల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి ప్రియాంక చిగురుపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ,"పిల్లల డ్రెస్సింగ్‌లో కట్, ఫిట్, కంఫర్ట్, వ్యక్తిగత స్టైల్ ముఖ్యమైనవి. పి డ ఎస్ కో ఈ అంశాలను బాగా అర్థం చేసుకుని అందిస్తోంది. నేను తల్లిని కాబోతున్నాను. ఈ బ్రాండ్‌ను దగ్గరగా గమనిస్తున్నాను" అని పేర్కొన్నారు.ఫ్రాంచైజీ అక్షిత నహర్ మాట్లాడుతూ,"నేను ఇంటీరియర్ డిజైనింగ్‌లో ఉన్నప్పటికీ, హైదరాబాద్‌లో పిల్లల కోసం మంచి ఎత్నిక్ వేర్ స్టోర్ (పిల్ల ల కోసం సాంప్రదాయ దుస్తులకు) లేదు అని గమనించాను. అందుకే ఈ విభాగంలోకి రావాలని నిశ్చయించుకున్నాను," అని చెప్పారు.సంస్థాపకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ"మేము హైదరాబాద్‌లో నిర్వహించిన ఎగ్జిబిషన్‌లలో దేశంలోని ఏ నగరంలోనూ లేని స్పందన కనిపించింది. ఇక్కడ మంచి ప్రీమియం కిడ్స్ వేర్ కోసం డిమాండ్ ఉంది. అందుకే మొదటి స్టోర్‌ను ఇక్కడే ప్రారంభించాలనుకున్నాం," అని తెలిపారు.

# పోలీసులే ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారు: సజ్జల

అమరావతి జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఆంధ్రప్రదేశ్ లో రెడ్ బుక్ పాలన నడుస్తోందని వైసిపి నేత సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు. వ్యవస్థలన్నీ నాశనం చేశారని దుయ్యబట్టారు. ప్రశ్నించే గొంతులను తొక్కేస్తున్నారని, పోలీసులే ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేశామని గుర్తు చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్త లక్ష్మీ నారాయణను సజ్జల, ఆ పార్టీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా సజ్జల మీడియాతో మాట్లాడారు. రక్షించేవారే అరాచక శక్తులుగా మారారని, శాతవాహన కాలేజీని కూల్చేశారని, ఎమ్మెల్సీని కిడ్నాప్ చేసినట్టు వార్తలు వచ్చాయన్నారు. సమర్థులైన అధికారులను విఆర్‌లో ఉంచుతున్నారని తెనాలిలో దాడి చేసిన పోలీసులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సజ్జల ప్రశ్నించారు. పొలిటికల్ బాస్‌లు చెప్పినట్లు పోలీసులు నడుచుకుంటున్నారని దుయ్యబట్టారు. ఎవరైనా పోలీస్ స్టేషన్‌కు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారని సజ్జల రామకృష్ణా రెడ్డి విమర్శలు గుప్పించారు.

# పేద వధువు వివాహానికి వెస్సో సహాయం

విజయవాడ జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నడివల్లి సత్యనారాయణ(40) విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని ఆంధ్రప్రభ కాలనీలో ఒక అపార్ట్‌మెంట్లో వాచ్‌మాన్‌గా పని చేస్తూ, తన భార్య మరియు ఇద్దరు కుమార్తెలతో ఒకే గదిలో నివాసం ఉంటున్నారు. అంతేకాక, కుటుంబాన్ని పోషించకునేందుకు ఆయన సమీపంలోని ఒక ప్రింటింగ్ ప్రెస్‌లో కూడా పనిచేస్తున్నారు.అయినప్పటికీ, వారి ఆదాయం కుటుంబ నిత్యావసరాలు తీర్చుకో డానికి కూడా సరిపోవడం లేదు. ఇటువంటి ఆర్థిక ఇబ్బందుల మధ్య, అతని పెద్ద కుమార్తె చి. నాగసాయి సిరి లక్ష్మి వివాహం జూన్ నెల 4వ తారీఖున మచిలీపట్నం లోని వధువు మేనమామ ఇంట్లో నిర్వహించడానికి నిశ్చయమైంది. ఈ నేపథ్యంలో, వివాహ ఖర్చులకు ఆర్థిక సహాయం కోరుతూ, స్థానిక నాయకుల ద్వారా సత్యనారాయణ వెస్సో ట్రస్ట్ ను ఆశ్రయించారు. గౌరవ దాతల సహకారంతో వెస్సో ట్రస్టీలు వధువు తల్లి పావని కి 53,900/- రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్టు సంస్థాపక అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ కుమార్తె వివాహం చేయడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సత్యనారాయణ గారికి తగు సహాయం చేసి వధువును ఆశీర్వదించిన గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## వివాహేతర సంబంధం అనుమానంతో..

# భార్య తల నరికి.. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి లొంగిపోయిన వ్యక్తి



బెంగళూరు జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వివాహేతర సంబంధం ఆరోపణలతో ఒక వ్యక్తి భార్య తల నరికాడు. తెగిన తలను చేతపట్టుకుని బైక్‌పై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. 28 ఏళ్ల శంకర్, 26 ఏళ్ల మానసకు మూడేళ్ల కింద ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె ఉన్నది. హీలలిగే ప్రాంతంలోని అద్దె ఇంట్లో నివసిస్తున్నారు.కాగా, జూన్ 3న రాత్రి వేళ శంకర్ పనికి బయలుదేరాడు. మరుసటి రోజు ఉదయం ఇంటికి తిరిగి వస్తానని భార్య మానసకు చెప్పాడు. అయితే పని ముగించుకుని ఊహించని విధంగా అర్ధరాత్రి వేళ ఇంటికి తిరిగి వచ్చాడు. భార్య మానస మరో వ్యక్తితో ఉండటం చూసి ఆగ్రహించాడు. అతడితో వివాహేతర సంబంధంపై గొడవ జరుగడంతో మానస ఇంటి నుంచి వెళ్లిపోయింది.మరోవైపు మానస ఆ తర్వాత పలుమార్లు ఆ ఇంటికి తిరిగి వచ్చింది. భర్త శంకర్‌ను వేధించింది. జూన్ 5న మళ్లీ ఇంటికి తిరిగి వచ్చింది. ఆ రాత్రి వేళ భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన శంకర్ భార్య మానస తల నరికాడు. తెగిన తలతో బైక్‌పై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. మానస మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమ నిర్మాణం టౌన్ ప్లానింగ్ అధికారుల ఊతం

## -శివసేన్ తెలంగాణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ సుదర్శన్

హైదరాబాద్ జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )); ప్లానింగ్ అధికారుల అలసత్వం మూలంగా నగరం లో అక్రమ నిర్మానాలు విఛలవిదిఉగా జరుగు తున్నాయని, శివసేన్ తెలంగాణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ సుదర్శన్ ఆరోపించారు.న్యూ నల్లకుంట బీరప్ప శివాలయం గుడి పక్కన అక్రమ నిర్మాణం టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు మౌనం వహిస్తున్నారన్నారు. వెంటనే చర్యలు తీసుకోవావాలని ఆయన డిమాండ్ చేసారు. ఇది పూర్తిగా అక్రమ నిర్మాణం నుంచి డబ్బులు తీసుకుంటూ అవినీతికి అక్రమాలకు పాల్పడ్డారు అక్రమ నిర్మాణదారుడికి పూర్తిగా సహకరిస్తున్నారు నల్లకుంట బీరప్ప స్వామి టెంపుల్ పక్కన ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ అక్రమార్కులకు సపోర్ట్ చేస్తున్న సర్కిల్ 16 అంబర్పేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేసారు.శివసేన పార్టీ పరంగా డిమాండ్ చేస్తున్నాం

# రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

## –రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు..
## – నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయి

– బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్ జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు. గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్‌ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు నష్టం జరిగితే ఎన్‌డీఎస్‌ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమిషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ సంస్థ ఎన్‌డీఎస్‌ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్ఆర్ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటున్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్‌ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష.' అని కేటీఆర్ అన్నారు.

# 500 రూపాయల నోట్లను ప్రభుత్వం ఉపసంహరించుకోవటం లేదు

న్యూ ఢిల్లీ జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); ప్రభుత్వం 500 రూపాయల నోట్లను ఉపసంహరించుకోవటం లేదు. అవి చలామణీలోనే ఉంటాయి. ఈ నోట్లు దేశవ్యాప్తంగా చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయి. వాటి జారీ, స్వీకరణ యథావిధిగా కొనసాగుతుంది' అని ది ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో స్పష్టం చేసింది. ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించింది. రూ. 2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు 19 మే 2023న ఆర్‌బీఐ ప్రకటించింది. అయితే, త్వరలో దేశంలో రూ.500 నోట్లను కూడా ప్రభుత్వం రద్దు చేయనుందంటూ ఓ వార్త తెగ వైరల్ అవుతోంది. 2026 మార్చి నాటికి రూ.500 నోట్లను ఆర్‌బీఐ చెలామణి నుంచి ఉపసంహరించుకుంటుందంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. 'కాపిటల్ టీవీ' అనే యూట్యూబ్ ఛానల్ దీనిపై వీడియో సైతం రిలీజ్ చేసింది. 2026 మార్చి నాటికి రూ.500 నోట్లు చాలామణీలో లేకుండా పోతాయని పేర్కొంది. 12 నిమిషాల నిడివిగల ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. ఈ ప్రచారంపై ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తాజాగా స్పందించింది. 'కేంద్ర ప్రభుత్వం ఇటీవలే రూ.2 వేల నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే.

# అగ్రవర్ణ కుట్రలకు బలవుతున్న బీసీ పారిశ్రామిక వేత్తలు

## రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య



హైదేరాబాద్ జూన్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అగ్రవర్ణ కుట్రలకు బీసీ పారిశ్రామిక వేత్తలు బలవుతున్నారని రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేసారు.సమాజంలో బీసీల ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో జరుగుతున్న పురోగతిని సహించలేక కొందరు అగ్రవర్ణ వ్యక్తులు కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శనివారం ప్రెస్ క్లబ్ లో హైదరాబాద్ బిసి సంక్షేమ సంగం అధ్యక్షులు బూపేష్ సాగర్ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాజాగా, బీసీ పారిశ్రామికవేత్తల విజయం ఓర్చలేని విధంగా, కొందరు బీఆర్ఎస్ నేతలు, వారి అనుచరులు ఒక ఏథనాల్ పరిశ్రమపై చట్ట విరుద్ధంగా దాడికి పాల్పడ్డారు. ఇది యావత్ బీసీ వర్గాల అభివృద్ధిపై దాడిగా భావించాల్సి వస్తుందన్నారు."బీసీలు పరిశ్రమల రంగం లో అభివృద్ధి చెందుతూ, పారిశ్రామిక యజమానులుగా ఎదుగుతున్న సమయంలో, కొంతమంది అగ్రకులాలవారు ఈ మార్పును జీర్ణించుకోలేక కుట్రలకు దిగుతున్నారు. ఇది వెనుకబడిన తరగతుల ఎదుగుదలపై నిర్వహిస్తున్న మానసిక దాడి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దాడిలో పాల్పడిన వారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకొని, బాధిత పరిశ్రమలకు న్యాయం జరగాలనీ, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట నిఘా విధించాలనీ డిమాండ్ చేశారు. దేశ సమగ్రాభివృద్ధికి అడ్డుగా నిలిచే సామాజిక?ఆర్థిక అసమానతలను అధిగమించేందుకు ఈ తరహా చట్టవిరుద్ధ చర్యలకు కఠినంగా ఎదురొద్దామని బీసీ సంక్షేమ సంఘం ఆహ్వానం పలుకుతోంది అని అన్నారు. ఈ సమావేశం లో నీల వెంకటేష్, ర్యాగ రమేష్,అనంతయ్య,సి.రాజందర్,చ్కన్న చెకర్ గౌడ్,జక్కుల వంశీ, నిమ్మల వీరన్న , రాజ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే గండ్ర



వరంగల్, జూన్ 7: ముస్లీం సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ జిల్లా కేంద్రంలోని బాంబుల గడ్డ, గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఈద్గాలో బక్రీద్ పర్వదినం సందర్భంగా శనివారం ముస్లీం మత పెద్దలతో కలిసి వారు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందరర్భంగా ఎమ్మెల్యే జిల్లా ప్రజలకు ఈద్–ఉల్ ఆదా (బక్రీద్) శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ త్యాగానికి, సహనానికి, మతసామరస్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తుందన్నారు. ముస్లీం సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మజీద్ లకు, షాదీఖానాలకు, కబరస్తాన్లకు నిధులిస్తూ వారి సంక్షేమం కోసం పనిచేస్తున్నామన్నారు. ఉపాధి, ఉద్యోగాల్లో, రుణ సౌకర్యాల్లో ముస్లీంలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. రాజీవ్ యువ వికాస్ లో ముస్లీం సోదరులకు ప్రత్యేక కోటా కేటాయించామన్నారు. పేద ముస్లీం కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందన్నారు. కులాల పేరుతో, మతాల పేరుతో రెచ్చగొట్టే రాజకీయ పార్టీలను ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాలను సమానంగా భావిస్తుందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో ముస్లీం సోదరులు, అన్నివర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు.. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్

హైదరాబాద్, జూన్ 7: రహదారులపై వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తే జరిమానాలు తప్పవని రామగుండం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ? రామగుండం కమిషనరేట్ మొత్తం పారిశ్రామిక ప్రాంతంగా ఉందని, వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయన్నారు. పట్టణాల్లోని రోడ్లపై నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నిలపరాదన్నారు. రాజీవ్ రహదారిపై కూడా వాహనాలు నిలపవద్దని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలో ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాల వల్ల 1.65 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని, 5 లక్షలకు పైగా క్షతగాత్రులవుతున్నారన్నారు.

రవాణా శాఖ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కచ్చితంగా వాడాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదన్నారు. ప్రతినిత్యం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నామని, వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ లు అనిల్ కుమార్, రాజేశ్వరరావు, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# సింగరేణి మండల కేంద్రంలో ఈద్ ఉల్ అదహా (బక్రీద్) పండుగ సందర్భంగా మైనారిటీ సోదరులు సామూహిక ప్రార్థనలు



ఖమ్మం, జూన్ 7 (నేటినిజం ప్రతినిధి) :బక్రీద్ పండుగ సందర్భంగా జామే మస్జిద్ కారేపల్లి సదర్ కమిటీ అధ్యక్షుడు షేక్ మునీరుద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ఈద్–ఉల్–అజహా నమాజ్ అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. వారు మాట్లాడుతూ...బక్రీద్ పండుగ త్యాగాలకు సహనం ఓర్పు ప్రతీక అల్లా దయవల్ల యావత్ మానవులు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు, ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు షేక్ షఫీ, షేక్ శంషోద్దీన్, మాజీ కో–ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి యువనేత షేక్ మజీద్ పాషా (షేరు), షేక్ అబ్దుల్ మతీన్, ఎండీ.యాకుబ్ ఆలీ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, యాకుబ్ పాషా, ఉద్దండుఖాన్, సర్దార్, అతీక్, షారుఖ్, షేక్ జావిద్, ముజామిల్, నసీర్, రంజాన్, బందేల్లి ఇలియాజ్, మునీర్, ఫారుక్, ఖాజా, మౌలానా, నూర్ ఆలం, నజీర్, ఖైరుద్దీన్, బాబు, అంకుష, టీచర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ పరిధిలోని బార్లకు భారీగా దరఖాస్తులు.. ఎక్సైజ్ శాఖకు 36 కోట్ల ఆదాయం!

హైదరాబాద్, జూన్ 7: జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లు, మిగిలిన జిల్లాల్లోని నాలుగు బార్లకు సంబంధించిన దరఖాస్తులకు విశేష ఆదరణ లభించింది. మొత్తం 28 బార్ల టెండర్ కోసం 3,668 దరఖాస్తులు వచ్చాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు 3,520 దరఖాస్తులు రాగా.. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలోని నాలుగు బార్లకు 148 దరఖాస్తులు వచ్చాయి. రంగారెడ్డి జిల్లా నరూర్‌నగర్ జల్‌పల్లి మున్సిపాలిటీలోని బార్‌కు 57 దరఖాస్తులు, మహబూబ్‌నగర్‌లోని బార్‌కు 49, నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని బార్‌కు 15 దరఖాస్తులు వచ్చాయి.

ఈ మొత్తం దరఖాస్తుల ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ.36.68 కోట్ల ఆదాయం వచ్చింది. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు వచ్చిన దరఖాస్తులను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ డ్రా ద్వారా బార్ల యజమానులను ఎంపిక చేయనున్నారు. జిల్లాల్లోని బార్లకు ఆయా జిల్లాల కలెక్టర్లు యజమానులను ఎంపిక చేయనున్నారు. ఈ నెల 13వ తేదీన డ్రా పద్ధతి ద్వారా బార్ హోల్డర్ ఎంపిక జరుగుతుందని రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ తెలిపారు. డ్రా ఎక్కడెక్కడ అనే విషయాన్ని ఒకటి రెండు రోజుల్లో తెలియజేస్తామని పేర్కొన్నారు.

# మరోసారి సత్తా చాటిన జ్యోతి




న్యూఢిల్లీ, జూన్ 7:తైవాన్ రాజధానిలో జరుగుతున్న తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్–2025 లో భారత అథ్లెట్లు దూసుకొస్తున్నారు. ముఖ్యంగా తెలుగు తేజం అథ్లెట్ జ్యోతి యర్రాజీ మరోసారి తన క్లాస్ చూపించి, మహిళల 100 మీటర్ల హర్డిల్స్ రేసులో గోల్డ్ మెడల్ సాధించింది.

12.99 సెకన్లలో పసిడి పతకం

ఈ రోజు (శనివారం) జరిగిన ఫైనల్లో జ్యోతి 12.99 సెకన్లలో రేసును పూర్తి చేసి మొదటి స్థానంలో నిలిచింది. ప్రారంభంలో వెనుకపడినా, చివరి రెండు హర్డిల్స్ వద్ద స్పీడ్ పెంచి అందరినీ వెనక్కి నెట్టి గెలుపొందింది.

జ్యోతితో పాటు భారత్‌కు మరో ముగ్గురు అథ్లెట్లు గోల్డ్ మెడల్స్ సాధించారు. దీంతో భారత్ ఖాతాలో ఇప్పటివరకు నాలుగు బంగారు పతకాలు చేరాయి.

పతక విజేతలు:

జ్యోతి యర్రాజీ – మహిళల 100ఎ హర్డిల్స్ (12.99 సెకన్లు)

తేజస్ శిర్సే – పురుషుల 110ఎ హర్డిల్స్ (13.52 సెకన్లు – వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన)

అబ్దుల్లా అబూబక్కర్ – పురుషుల ట్రిపుల్ జంప్ (16.21 మీటర్లు)

పూజా – మహిళల 1500ఎ పరుగులో విజయం (4:11.65 సెకన్లు)

ఈ విజయంలో భారత అథ్లెట్ల ప్రదర్శన పై దేశవ్యాప్తంగా హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. ఇప్పటికే నాలుగు స్వర్ణ పతకాలు ఖాతాలో వేసుకున్న భారత్, పతకాల పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఇంకా కొన్ని ఈవెంట్లు మిగిలివుండటంతో పతకాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

జ్యోతి ఫామ్ అదుర్స్ !

జ్యోతి ఇటీవల సౌత్ కొరియాలో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లోనూ గోల్డ్ మెడల్ గెలిచిన సంగతి తెలిసిందే. ఆ పోటీలో 100 మీటర్ల హర్డిల్స్‌ను 12.96 సెకన్లలో పూర్తి చేసిన జ్యోతి.. ఇప్పుడు తైవాన్‌లోనూ సత్తా చాటుతోంది.

అంతేకాకుండా, ఈ ఏప్రిల్‌లో కేరళలో జరిగిన నేషనల్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ నేషనల్ గేమ్స్ లోనూ ఆమె డబుల్ గోల్డ్ (100ఎ హర్డిల్స్, 200ఎ పరుగులు) సాధించింది.

# ఏపీలో కూటమి ప్రభుత్వానికి విరుద్ధంగా కాగ్ నివేదికలు : వైఎస్ జగన్

అమరావతి, జూన్ 7:వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏపీ ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చెబుతున్న విషయాలకు పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు చెబుతున్నాయని శనివారం ట్విటర్‌లో పేర్కొన్నారు. గత ఏప్రిల్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ. 3,354 కోట్లు ఉన్నట్లుగా ప్రభుత్వం ప్రకటన చేసిందని అయితే కాగ్ నివేదిక ప్రకారం 24.20శాతం తగ్గిందని ఆరోపించారు.

వాస్తవ విషయాల నుంచి తప్పించుకోవడానికి కూటమి సర్కార్ మే నెలలో జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో పెరుగుతాయంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుందని మండిపడ్డారు. గత సంవత్సరంతో పోల్చి పన్ను ఆదాయాలు, పన్నేతర ఆదాయాలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. జీఎస్టీ ఆదాయాల గురించి కాగ్ నిజాలను వెలుగులోకి తేగానే దాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేస్తుందని విమర్శించారు.

# కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ పాలక మండలి చైర్మన్‌గా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి

హైదరాబాద్, జూన్ 7:కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు మండలి నూతన చైర్మన్ గా ఎన్నికైన ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, కార్యనిర్వహణ అధికారి లావణ్య ఆధ్వర్యంలో చైర్మన్ కార్యాలయంలో నిర్వహించిన ధర్మకర్తల మండలి సమావేశంలో ఈదులకంటి సత్యనారాయణ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ధర్మకర్తల సహకారంతో దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. దేవాలయం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలవనున్నట్లు తెలిపారు.

# వేములవాడ రాజన్న సేవలో నాంది ఉగ్రం సినిమాల డీవోపి సిద్ధార్థ్ ఎస్ జే



రాజన్న సిరిసిల్ల, జూన్ 7: (నేటినిజం ప్రతినిధి): దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారిని శనివారం నాంది,ఉగ్రం సినిమాల డిఓపి (డైరెక్షన్ ఆఫ్ ఫోటోగ్రఫీ) సిద్ధార్థ్ ఎస్ జే – ప్రియాంక వర్మ భూపతి రాజు దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు. అర్చకులు మామిడిపెల్లి శరత్ కుమార్ నాగిరెడ్డి మండపంలో వేదోక్త ఆశీర్వచనంతో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి వారి దర్శనం చాలా బాగా జరిగిందని, స్వామివారి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మరిన్ని కొత్త ప్రాజెక్ట్స్ తో మీ ముందుకు వస్తున్నట్లు చెప్పారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామం తన సొంత ప్రాంతమని వెల్లడించారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : బొడిగె అశోక్ గౌడ్




నల్గొండ, జూన్ 7: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో అనర్హులను ఏరివేసి, అర్హులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని బీజేపీ నల్లగొండ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్ అన్నారు. చండూరు మున్సిపల్, మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లల్లో అర్హులైన పేద ప్రజలకు కాకుండా కాంగ్రెస్ నాయకులు వారి ఇష్టారీతిన అనర్హులకు ఇండ్లు పెట్టిస్తున్నట్లు తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో మరలా విచారణ చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. లేనిచో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల మున్సిపల్ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం గౌడ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, జిల్లా నాయకుడు ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు పడసనబోయిన శ్రీను, భూతరాజు స్వామి, సోమ శంకర్, ఆవుల అశోక్ యాదవ్, పార్టీ ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, చెనగాని శేఖర్, పల్లెగోని చంద్రమౌళి పాల్గొన్నారు.

# విందుకు వెళ్లివస్తూ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు.. ఇద్దరు ఐటీ ఉద్యోగులు దుర్మరణం

హైదరాబాద్, జూన్ 7:మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ సమీపంలోని ఏదులాబాద్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది.

శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎదులాబాద్ వద్ద అదుపుతప్పిన కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు.

బాధితులు మాదాపూర్‌లోని ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, మాధారంలోని విందుకు వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతులను కుంట్లూరుకు చెందిన భార్గవ్, సైనిక్‌పురికి చెందిన వర్షిత్‌గా గుర్తించామన్నారు. ప్రమాదంలో ప్రవీణ్ యాదవ్, దినేశ్ గాయపడ్డారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com